ANDHRA BHOOMI Phone: Editorial — 74006
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244
Reg. R. 309
ఉదయం * *
Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	40-00	44-00	50-00
అర్ధ సంవత్సరానికి	20-00	22-50	26-00
మూడు నెలలకు	10-00	11-50	13-25
ఒక నెలకు	3-30	3-85	4-45

వివరాలకు: మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరా శాస్త్రి

111756
File Copy
Department of Information & Publications

ఆంధ్రభూమి పకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి
డిస్‌ప్లే: 249 సెం.మీ. వరకు సెం.మీ. 1కి 3-00
బాక్సులు: 250 సెం.మీ. 12 కాలంకు " 2-00
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు, కంపెనీ అధ్యక్షోపన్యాసాలు } సెం.మీ. 4-00 (పర్‌శాక్షి అదనం)
వివరాలకు: అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

సంపుటి 7 : సంచిక 280 * సికిందరాబాద్ 17-7-1967 సోమవారం * 4 పేజీలు : 10 పైసలు

నాగార్జునసాగర్‌కు అదనపు సహాయానికి మొరార్జీ నిరాకరణ

రుణ సేకరణ ద్వారా ప్రాజెక్టు సత్వర నిర్మాణానికి సలహా

ఇంజనీర్లతో సహా 20 వేల మందిని రిట్రెంచి చేయనున్నట్టు అధికారి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)
విజయవుర్, జూలై 16

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాలువలనూ, ఆనకట్టనూ స్వయంగా శ్రీ మొరార్జీదేశాయ్ సందర్శిస్తే ఆ ప్రాజెక్టుపై పని కొనసాగడానికి కేంద్రంనుండి అదనపు సహాయం లభించవలసిన అవశ్యకతను కేంద్రం గుర్తించగలదనే ఆశలన్నీ అడియాసలై నాయి.

మరికొన్నాళ్ళకల్లా నాగార్జునసాగర్‌పై పని నిలిచిపోకుండా ఉండాలంటే తక్షణమే కేంద్రం నుండి అదనపు సహాయం అవసరమనే రాష్ట్రప్రభుత్వాభిప్రాయం గురించి పత్రికా విలేకరులు ప్రశ్నించగా "నాగార్జునసాగర్‌కు ఇక ఈసంవత్సరం ఇంకా అదనపునిధులు లభించనేనే ప్రసక్తి లేదు" అని తన సహజరీతిలో ఆయన నిర్మొగమాటంగా సమాధానమిచ్చారు.

ఆ ప్రాజెక్టువల్ల రేపు లాభపడబోవుచున్నారు కాబట్టి ప్రాజెక్టుకింది ఆయకట్టుదారులు ఇప్పుడే ముందుగా అభివృద్ధి పన్నులు వెల్లించి ప్రభుత్వానికి తోడ్పడాలని ఆయన ప్రత్యామ్నాయంగా ఒక సూచనచేసారు.

ఆ ప్రాంతం వెనుకబడి ఉన్నదనే విషయాన్ని ఒక విలేకరి ప్రస్తావించగా ప్రాజెక్టు సత్వర నిర్మాణానికిగాను కేంద్రానికి రాష్ట్ర ప్రజలు రుణాలు ఇవ్వవచ్చని ఆయన చెప్పారు. రుణంగా ఇచ్చే అనలు వేళాక వడ్డీకూడా కేంద్రం చెల్లిస్తుందని ఆయన చెప్పారు.

ఈప్రాజెక్టుక్రింద 25లక్షల ఎకరాలు సాగుఅవుతుంది. ఎకరానికి 200రూపాయల చొప్పున ఆభూకామందులందరూ రుణాలు ఇస్తే ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావడానికి మూడు సంవత్సరాలు కూడా పట్టదు. ఒక్క సంవత్సరంలోనే పూర్తి అవుతుందని ఆయన అన్నారు. అదంతా ప్రజల ఉత్సాహంపై ఆధారపడి ఉంటుంది. గుజరాత్‌లో కాంట్రాక్టు ప్రాజెక్టు ఆయకట్టుదారులు అదే విధంగా చేసారు. సమర్థవంతమైన శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వాన ఇక్కడ కూడా అది సాధ్యమౌతుందనడంలో తనకెట్టి సందేహంలేదని శ్రీ మొరార్జీ దేశాయ్ అన్నారు.

రిట్రెంచ్‌మెంట్ ప్రమాదం

అంతకు ముందు డామ్‌ను, కాలువలను సందర్శిస్తున్నప్పుడు ఆర్థిక పరిస్థితి అంత గడ్డుగా ఉన్నదీ శ్రీ దేశాయ్‌కి ప్రాజెక్టు నిర్వహణాధికారి శ్రీ జి. ఎ. నరసింహారావు వివరించారు.

ఇంజనీర్లతోసహా పలు వందలమందిని ఇప్పటికే రిట్రెంచ్ చేసారు. ప్రస్తుత స్థాయిలో పని సాగాలంటే కనీసం 7 కోట్ల రూపాయలైనా అవసరమవుతుంది. అది లభించక పోతే ఒకటి రెండు రోజులలోనే అనుభవజ్ఞులైన 500 మంది ఇంజనీర్లను, 1500 మంది నైపుణ్యం కల ఉద్యోగులను 20 వేల నుండీ 30 వేలవరకూ కార్మికులనూ మళ్ళీ రిట్రెంచ్ చేయవలసి వచ్చు. వారికి మళ్ళీ గ్రాట్యుయిటీ, పరిహారం చెల్లించాలి. దానికి కూడా ఎక్కువ మొత్తంలోనే ధనం వ్యయమవుతుంది. అదీకాక అదనపునిధులు లభించినప్పుడు మళ్ళీ వారిని తిరిగి నియమించవలసి వస్తుంది. కాబట్టి రిట్రెంచ్ చేయడం వల్ల నిధులు వృథా అవుతాయి అని శ్రీ నరసింహారావు వివరించారు.

ఈ పరిస్థితిని గురించి విలేకరులు ప్రశ్నించగా "దానివల్ల ప్రాణాలేమీ పోవు" అని ఆయన సమాధానమిచ్చారు.

అసలు కేంద్రమే ఆర్థిక ఇబ్బందులు పెడుర్కొంటున్నది. అదనపు నిధుల కోసం ఆంధ్రప్రదేశ్ అభ్యర్థించడం సమర్థనీయమే అయితే ప్రస్తుత పరిస్థితిలో కేంద్రం ఇకసహాయం చేయనిరాకరించడంకూడా సమంజసమేనని ఆయన అన్నారు.

కేంద్ర ఆర్థిక పరిస్థితి "మెరుగైతే" సర్వవిధ సహాయం అందజేయడానికి ఏమీ సంకోచంలేదు."

డామును, కాలవలను దర్శించిన అనంతరం పత్రికా ప్రతినిధులతోమాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణంలో సాధించిన పురోగతి ప్రశంసనీయమనీ, త్వరలో నిర్మాణం పూర్తి కాగలదని ఆశిస్తున్నానని, అయితే ప్రస్తుత పరిస్థితులలో ఇంకా అదనంగా ఆర్థిక సహాయం సాధ్యపడదనీ మొరార్జీ అన్నారు.

ఉక్కు కర్మాగారం విషయం ప్రస్తావిస్తూ, అది అభిమానాలకు అవేశాలకు సంబంధించినది కాదనీ అటువంటి సమస్యను ఒత్తిడి ద్వారా నిర్ణయించటం సాధ్యంకాదనీ ఆయన అన్నారు. "అమృతరావుకు ప్రాణాలు కోల్పోవలదని చెప్పండి అని ఆయన అన్నారు. ఉక్కు కర్మాగారంవిషయంలో అంధ్రులపట్లనే ఇతరులుకూడా అవేశంతోనే ఉన్నారనీ, ఫ్యాక్టరీనిర్మాణానికి అనువైన పెక్కు స్థలాలు దృష్టిలో ఉన్నాయనీ, అమెరికన్ ఉక్కు పరిశ్రమ నిపుణులబృందం సిఫారుసు గురించి తనకు తెలియదని ఆయన అన్నారు.

ఇక్కడికి 26 మైళ్ల దూరంలోని బుగ్గవాగుడాము నిర్మాణానికి ఆయన ప్రారంభోత్సవం జరిపారు.

విశ్వసుందరిగా అమెరికా విద్యార్థిని

మియామీబీచ్ ఫ్లోరిడా జూలై 16 (ఎ.ఎఫ్.పి)

అమెరికా సుందరియైన ఆలబామా యూనివర్సిటీలోని 21 ఏళ్ళ విద్యార్థిని నిన్న రాత్రి విశ్వసుందరి (మిస్ యూనివర్స్)గా ఎన్నికైంది.

ఈమె పేరు నిత్యియా లూసీ హిచ్‌కాక్. విశ్వసుందరిగా ఎన్నికైన నాలవ యువతి ఈమె. ఈమె కొలతలు 35 1/2, 24 1/2, 36 1/2. ఈ పోటీలో ఈ సంవత్సరం 56 దేశాల సుందరులు పాల్గొన్నారు.

తెనిఝాలా సుందరి మేరియెలా పెరేజ్ ఇరాన్‌కు రెండవ స్థానం లభించింది. ఇంగ్లండు సుందరి జెన్నిఫర్ లీవిస్ థిర్డ్ రన్నరప్ మందరి రీట్వా పెలెసా తొలిసారి, ఇజ్రాయెల్ సుందరి బాట్యా గణికి సెమిఫైనల్స్‌లో వెగ్గారు.

అమెరికన్ దళాలపై ఉత్తర కొరియా సైనికుల దాడి

సియోల్, జూలై 16 (ఎ.పి)

ఉత్తర కొరియా-దక్షిణ కొరియా సరిహద్దు ప్రాంతంలో అమెరికన్ దళాలపై ఉత్తర కొరియా సైనికులు నేటి వేకువజామున జరిపిన దాడిలోముగ్గురు అమెరికన్ సైనికులు, ఉత్తర కొరియా సైనికుడు ఒకరు మరణించారని అమెరికా సైనికాధికారులు వెల్లడించారు.

నక్సల్‌బారిలో పరిస్థితి మెరుగు

తిరుగుబాటు దారుల స్థావరాలపై దాడులు కొనసాగుతున్నట్టు వెల్లడి

సిలిగురి, జూలై 16 (పి.టి.ఐ.)

నక్సల్‌బారీలోని కిలోలిత ప్రాంతాలలో శాంతిభద్రతల పరిస్థితి పోలీసు చర్యలు ప్రారంభించిన తరువాత గత కొద్దిరోజులలోను బాగా మెరుగైనదని పోలీసు వర్గాలవారు చెప్పారు.

అతివాదుల ప్రధాన స్థావరాలన్నిటినీ నాశనం చేశామని ఇన్వెస్టిగేటింగ్ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ ఎ.పి. ముఖర్జీ చెప్పారు.

తిరుగుబాటుదార్ల స్థావరాలుగా ఉపయోగ పడుతున్నాయని అనుమానించబడుతున్న ఒకటి రెండు దేశాలపై త్వరలో దాడి చేయగలమని పోలీసుల చర్యలు మాత్రం ఇంకా కొద్ది రోజులు కొనసాగుతూనేఉంటాయని శ్రీ ముఖర్జీ చెప్పారు.

శివ వాడులపై దాడిలో పోలీసులు పట్టుకోలేకపోయిన పశ్చిమబంగ కమ్యూనిస్టు పార్టీ సాహిత్యం, కరపత్రాలు మావోత్సే టుంగ్ ఫోటోలుకూడా గుట్టలు గుట్టలుగా పట్టుబడ్డాయనిపోలీసులుచెప్పారు.

నక్సల్‌బారీ పోలీసు బేస్ ఇన్‌స్పెక్టర్ సహా పోలీసు సిబ్బంది కొందరు నక్సల్‌బారీ పట్టణం నుండి తమ స్వగ్రామాలకు తిరిగి వెళ్ళారని కూడా పోలీసులు చెప్పారు.

నక్సల్‌బారీలోని కిలోలిత ప్రాంతాలలో శాంతిభద్రతల పరిస్థితి పోలీసు చర్యలు ప్రారంభించిన తరువాత గత కొద్ది ర

తొలగించిన టీచర్లను తిరిగి నియమించాలని ప్రైవేటు స్కూళ్ల నిర్వాహకులకు విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 16

ఉద్యోగాలనుండి అక్రమంగా తొలగించిన ఉపాధ్యాయులను తిరిగి నియమించాలని, నగరంలోని ఎయిడెడ్ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులకు ఎనిమిది మంది శాసనమండలి సభ్యులు నేడు విజ్ఞప్తిచేశారు.

శాసనమండలి సభ్యులు, శ్రీయుతులు వి. వి. రాఘవాచార్య, కె. ముత్తారెడ్డి, వి. శ్రీరామమూర్తి, కెన్నుపాటి లక్ష్మయ్య, యస్.టి.వి.వి, కూర్మాచార్యులు, సింగరాజు రామకృష్ణయ్య, డి. యస్. సుబ్రహ్మణ్యం, వి. విజయరామరాజు నేడు ఇక్కడ జారీచేసిన సంయుక్త ప్రకటనలో పై విధంగా విజ్ఞప్తి చేశారు.

విద్యాసంవత్సరం ప్రారంభంలో ఈ ఉపాధ్యాయులను నియమించడం, సంవత్సరం చివరిలో తొలగించి తిరిగి ఆరంభంలో నియమించడం ద్వారా జారి సర్వీసు కొనసాగకుండా చేయడం ప్రయివేటు పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలలో పరిపాటయి పోయినది. ఇటీవలనే విద్యాసంవత్సరం చివరలో ఈ విధంగా 2 వందలమంది ఉపాధ్యాయులను ఎట్టి కారణంచూపకుండా ఉద్యోగంనుండి తొలగించారు.

పాఠశాల నిర్వాహణకు ఈ అక్రమ తర్యగురించి జిల్లా విద్యాశాఖాధికారికి ఈ ఉపాధ్యాయులు ఫిర్యాదు చేశారు. తెలంగాణా ఉపాధ్యాయులు ఫిర్యాదు చేశారు. తెలంగాణా ఉపాధ్యాయుల గిడ్డు విజ్ఞప్తినిపురస్కరించుకొని ఈ విషయంలో దర్యాప్తు జరపడానికై ఒక అధికారిని నియమించారు. తర్యాప్తు తర్వాత ఈ అధికారి సమర్పించిన నివేదిక ఆధారంగా జిల్లా విద్యాశాఖాధికారి ఈ పాఠశాలలకు ఆదేశాలు పంపారు.

ఈ కేసుల విషయం పునఃపరిశీలించాలనీ, క్రమశిక్షణ నియమావళిని పాటించకుండా తొలగించిన ఉపాధ్యాయులలో రెండేళ్ల సర్వీసు కలవారిని తిరిగి ఉద్యోగంపై నియమించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఈ పాఠశాలల నిర్వాహకులను కోరారు.

అయితే ఇంకా ఇప్పటికే కొన్ని పాఠశాల నిర్వాహకులు ఈ ఆదేశాన్ని అమలు చేయడానికి నిరాకరిస్తున్నారు.

ఒక పాఠశాలలో ఉపాధ్యాయుల కేతనాలనుండి కొంత మొత్తాన్ని అక్రమంగా నిర్బంధించి మినహాయించుకొనడంపట్ల ప్రావిడెంట్ ఫండ్ వధకం అమలు చేయకపోవడంపట్ల నిరసనగా సమ్మె అంటోనకు పూనుకున్న ఈ పాఠశాల ఉపాధ్యాయులు ఆరుగురిని కక్షసాధించడానికై తొలగించారు.

మరొక పాఠశాలలో ఐదేళ్ల సర్వీసుగల ఒక ఉపాధ్యాయురాలిని వేసవి సెలవులలో పనిచేయడానికి పాఠశాలకు రమ్మన్నారు. పైగా ఆమెను ఆ టెండర్ గా తక్కువ ఉద్యోగానికి రివర్టు చేసినట్టు తెలిపారు. ఆమె ఇందుకు నిరసన తెలుపగా ఆమెను ఉద్యోగంనుండి తొలగించారు. ఇదే పాఠశాలలో పన్నెండేళ్లుగా పనిచేస్తున్న శిక్షణ పొందిన, ప్రాథమ్య పాధ్యాయురాలిపై ఎట్టి చార్జీలు పెట్టకుండా సస్పెండ్ గానీ డిస్మిస్ గానీ చేయకుండానే హఠాత్తుగా ఒకరోజు ఆమెను పాఠశాలలోకి ప్రవేశించకుండా ఈ పాఠశాల కరెస్పాండెంట్ నిరోధించారు.

ప్రైవేటు పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలల నిర్వాహకుల అక్రమ చర్యలకు ఉదాహరణగా శాసనమండలి సభ్యులు తమ ప్రకటనలో పై సంఘటనలు పేర్కొన్నారు.

ఈ శాసనమండలి సభ్యులు ఇటీవల విద్యాశాఖ డైరెక్టర్‌నుకలసి ఈ విషయం వారితో చర్చించి తగు చర్యలు గైకొనాలని అభ్యర్థించినట్టు ఈ విషయంలో చర్యలు గైకొంటానని విద్యాశాఖ డైరెక్టర్ హామీ ఇచ్చినట్టు ఈ ప్రకటనలో తెలియజేశారు.

60 మంది మనుమల పుట్టిన తర్వాత పెళ్ళి

లీమా (పెరూ) జూలై 16 (రాయిటర్)

ఐదుగురు సంతానమే కాక, అరవైమంది మనుమలు, మనుమరాళ్లు కలిగిన వృద్ధుల జంటకు తొలిసారిగా వివాహం జరిగినది.

పెళ్ళిలేకుండా దాంపత్యజీవితం గడుపుతున్న అనేకమంది వృద్ధులు దాంపత్యాన్ని చట్టబద్ధంచేసే కార్యక్రమంలో భాగంగా లిమా నగరం శివార్లలోని బ్రెనాపట్టణంలో గతశుక్రవారంనాడు జరిగిన సామూహిక వివాహాలలో పైన పేర్కొన్న వృద్ధులజంట ఉన్నారు.

పురపాలక సంఘం కర్చుతో ఈ పెళ్ళిళ్లు చేసారు. ఒకేసారి జరిగిన ఈ 67 వివాహాలలో వధూవరులు తరుణవయస్కుల మొదలు కొని, మనుమలు, మనుమరాళ్లు కలిగిన వృద్ధులదాకా ఉన్నారు.

వధూవరుల పిల్లలు కూడా ఈ వివాహాలకు హాజరైనారు.

అక్కడి పాఠశాలలలోని విద్యార్థులలో నూటికి అరవైమంది చట్టబద్ధంగా పెళ్ళికానివారి పిల్లలేనని ఇటీవలజరిపినసర్వేలో వెల్లడైనది.

రేణిగుంట-తిరుపతి మధ్య బ్రాడ్‌గేజ్ రైలుమార్గం

న్యూఢిల్లీ, జూలై 16

రేణిగుంట-తిరుపతిలమధ్య 80లక్షల రూపాయల ఖర్చుతో బ్రాడ్ గేజ్ రైలు మార్గాన్ని నిర్మించాలనే ప్రతిపాదనను, రైల్వే మంత్రిత్వశాఖ వారు ఆమోదించారు. ఈ పనికిగాను 25లక్షల రూపాయల ఖర్చుకు, 1967-68 వ సంవత్సరం బడ్జెట్ లో వీలుకల్పించారు. ఇప్పట్లో రేణిగుంట నుంచి తిరుపతికి మీటర్ గేజ్ రైలు మార్గం మాత్రమే ఉన్నది. రోజూ సగటున సుమారు 10 వేలమంది యాత్రికులు తిరుపతి సందర్శిస్తూ ఉంటారు.

మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలో,, గూడూరు - రేణిగుంట మీటర్ గేజ్ మార్గాన్ని బ్రాడ్ గేజ్‌గా మార్చినదిగా లగాయతు., ఎకాయెకి తిరుపతి దాకా బ్రాడ్ గేజ్ రైళ్లలోనే ప్రయాణాలు సాగించడానికి వీలుగా, బ్రాడ్ గేజ్ మార్గాన్ని అక్కడివరకూ పొడిగించ వలసిందిగా పదే పదే విజ్ఞప్తులు కోరుతూన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానమూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమూ కూడా ఇదే విషయాన్ని పలుసార్లు కోరాయి. సాధ్యమైన ప్రణాళికా కాలంలోనే ఈపనిజరిపించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

రేణిగుంట-తిరుపతిల మధ్య బ్రాడ్ గేజ్ మార్గాన్ని వేయడానికయ్యే ఖర్చు క్రింద 15 లక్షల రూపాయలు ఇచ్చేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం వారు సమ్మతించారు.

పంచాంగం

సోమవారం, జూలై 17

స్వస్తిశ్రీ చాంద్రమాన ప్లవంగ నామ సంవత్సర ఆషాఢ శుక్ల పంచదశి. రాత్రి (తెల్లవారుజామున) గం 3-06 నిఃల వరకు. తదుపరి ద్వాదశి విశాఖ ఉదయం గం 9-17 నిఃల వరకు. తర్వాత అనూరాధ. వర్జ్యం మధ్యాహ్నం గం. 1-05 నిఃల నుం గం.2-36 నిఃల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము. ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ, స్పెక్యులేషన్‌కూ, గృహవాహనాదియందుమార్పులకూ, క్రీడారంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ శుభము.

మధ్యాహ్న పాయం సమయములు వ్యాపార సంబంధ విషయములకూ, సంగీత, నాట్య, చలనచిత్రరంగ సంబంధ విషయములకూ. ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ, బహిరంగ సభలకూ, శుభము.

వ్యాపార రంగం:- బెండి బంగారములు యథాతథముగా నుండును. నూనెలు, నూనెగింజలు ప్రత్తి జనారా, స్టాకులు, షేర్లుధర హెచ్చును.

జవుళి పరిశ్రమ వేతన నిర్ణాయక సంఘం

హైదరాబాద్, జూలై 16

జవుళిపరిశ్రమ శాఖకు ద్వితీయ కేంద్రవేతన నిర్ణాయకసంఘం, ఈ నెల 20 వ తేదినుంచి 22 వ తేదివరకు అహమ్మదాబాద్‌లో సమావేశమై, గుజరాత్ రాష్ట్రంలో కార్మికుల సంస్థల మంచీ, యజమానుల సంస్థలనుంచీ ఈ విషయాలలో సంబంధమున్న ఇతరుల నుంచీ సాక్ష్యాన్ని సేకరిస్తుంది.

జవుళి పరిశ్రమలో వేతనవిధానంలో మార్పులు కొనసాగించే విషయాన్నీ, పరిశ్రమలలో గ్రాట్యుయిటీ పథకాన్ని ప్రవేశపెట్టేవిషయాన్నీ పరిశీలించేందుకై భారతప్రభుత్వం జవుళి పరిశ్రమకుగాను ద్వితీయ కేంద్రవేతన నిర్ణాయక సంఘాన్ని, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు శాఖాలాకు రిటైర్డ్ జడ్జి శ్రీ కె. భీమశంకరం అధ్యక్షతన యేర్పాటుచేసింది. ఈ సంఘం వివరంగా ప్రశ్నావళిని 1965 మే నెలలో జారీచేసింది. ఈ ప్రశ్నావళికి చాలామందినుంచి సమాధానాలుకూడా అందాయి.

ఈ సంఘం మూడు సమావేశాలు జరిపింది. కార్మికుల కేంద్ర ట్రేడ్ యూనియన్ సంస్థలనుంచీ, కేంద్రప్రభుత్వఉద్యోగులసమాఖ్యనుంచీ సాక్ష్యాన్ని సేకరించింది.

తిరుమలాయపాలెం సమితి సర్వసభ్య సమావేశం

(ఆంధ్రభూమి విలేకరి)

ఖమ్మం, జూలై 16

ఇటీవల జరిగిన తిరుమలాయపాలెం పంచాయతీ సర్వసభ్యసమితి సమావేశం సమితి ప్రాంతంలో అమలు జరుగుతున్న అభివృద్ధి పథకాల కార్యకలాపాలను సమీక్షించి 1967-68వ సంవత్సరంలో సమితి ప్రాంతంలో సాధించ దలచిన ప్రగతి లక్ష్యాలను ఆమోదించింది.

సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ ఆర్. భువనసుందరరెడ్డి అధ్యక్షత వహించారు. బి. డి. వొ. పి. పాండురంగారావు సమితిప్రాంతంలో 1966-67 సంవత్సరంలో సాధించిన అభివృద్ధిని పేర్కొంటూ నివేదికను సమావేశానికి సమర్పించారు.

పన్నులు తగ్గించి, ఉదారంగా రుణాలివ్వడంద్వారా ఆర్థిక పరిస్థితి మెరుగుదలకు కృషి

ప్రభుత్వానికి వాణిజ్య పారిశ్రామిక మండలుల సమాఖ్య విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 16

గత మూడేళ్లలో దేశంలో నెలకొన్న క్లిష్టమైన ఆర్థిక పరిస్థితిపట్ల వాణిజ్య పారిశ్రామిక మండలుల ప్రాంతీయ సమావేశం ఆందోళన వ్యక్తం చేసినది.

ఆర్థిక విధానం ద్రవ్య విధానానికి సంబంధించిన సమస్యలను చర్చించిన తరువాత ఈ సమావేశంలో ఆమోదించిన తీర్మానంలో పై విధంగా ఆందోళన వ్యక్తం చేసారు.

ఈ సమావేశానికి శ్రీ యల్.యస్. బిల్లా అధ్యక్షత వహించారు.

కరకరలాగా పన్నులను ఈ విధంగా పెంచుతూపోతూ ఉన్నందున పొదుపు చేసే స్తోమత తగ్గిపోతున్నదనీ, పెట్టుబడుల మార్కెట్లో మాంద్యం ఏర్పడుతున్నదనీ, ఆర్థిక పురోగతి, ఉత్పత్తి దెబ్బతింటున్నదనీ ఈ విధంగా పన్నులను పెంచే ధోరణిని ప్రభుత్వం ఇంతటితో విరమిస్తుందని తాము ఆశిస్తున్నట్టు ఈ తీర్మానంలో ఆశాభావం వ్యక్తం చేసారు.

జనరల్ ఇన్సూరెన్సు వ్యాపారాన్ని జాతీయకరణ, బ్యాంకుసమాజనియంత్రణ మొదలగు కాంగ్రెసుపార్టీ నిర్ణయాల పట్ల ఈ సమావేశం ఆందోళన వెలిబుచ్చినది. ప్రభుత్వం ఈవిషయంలో త్వరపడి ఎట్టి చర్యలు గైకొనదని తాము ఆశిస్తున్నట్టు ఈ తీర్మానంలో చెప్పారు.

ప్రభుత్వం అవలంబిస్తున్న ఆర్థిక విధానాల ఫలితంగా దేశఆర్థికపరిస్థితి మరింత క్లిష్టంగా తయారైనదనీ, బ్యాంకురేట్లు హెచ్చింపు రిజర్వు బ్యాంకు నుండి తీసుకునే రుణాలపై పరిమితులు, ఇతర బ్యాంకులు ఇచ్చేఅప్పులపై పరిమితులు, ధాన్యాలు, కొన్ని వస్తువులపై ఇచ్చే అప్పులపై ఆంక్షల పరిశ్రమల అభివృద్ధి వ్యాపారం దెబ్బతిన్నదని ఈ తీర్మానంలో విమర్శించారు.

ఉత్పత్తి కార్యక్రమాలకు, వ్యాపారానికి రుణాలు మరింత ఉదారంగా ఇవ్వాలన్న నిబంధనలను సడలించాలని ఈ తీర్మానంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

శ్రీ డి. సి. శాస్త్రి ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. శ్రీ వి. కృష్ణమూర్తి బలపర్చారు. శ్రీయుతులు శె. టి. మూకన్, మద్ది సుదర్శనం (యం.పి.) టి. వి. సోమయాజులు చైతన్ లోహియా, వి. వి. రమణ, శ్రీమతి యం. యఫ్. జస్వాలా ఈ తీర్మానంపై ప్రసంగించారు.

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ యల్. యస్. బిల్లా ప్రసంగిస్తూ పరిశ్రమలు స్థిరీకరించాలంటే ఉత్పత్తిని ప్రోత్సహించాలంటే ప్రభుత్వ వ్యయము, పన్నులు తగ్గించడం అవసరమని అన్నారు.

ప్రస్తుతానికి, వర్తమాన సంవత్సరంలో ప్రభుత్వ వ్యయాన్ని ఐదుశాతం తగ్గించి, పన్నుల తగ్గింపునకు ఈ అవకాశాన్ని వినియోగించుకొనవలెనని ఆయన ఇంకా ఇలా అన్నారు.

రిజర్వుబ్యాంకు అప్పులిచ్చే నిబంధనలను సడలించాలనీ ఈ విషయంలో ఉదారంగా వ్యవహరించాలనీ అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో ఉత్పాదక పరిశ్రమలు ఇవ్వని కార్యక్రమాలకై కేటాయించిన మొత్తాలను బ్యాంకుల ద్వారా పరిశ్రమలకు పట్టణాలలోని కార్యక్రమాలకు వర్తకానికి రుణాలు ఇవ్వడానికి వినియోగించాలి.

సమాజంలో ఉత్పత్తిశక్తులలో వాణిజ్యవర్గం ఒకటనీ, వివిధరంగాలలో అభివృద్ధి కృషికి ఈ వర్గానికి అత్యంత సన్నిహిత సంబంధం కలదు కాబట్టి వనరుత్యంగా నిర్ణయించుకొన్న లక్ష్యాన్ని సాధించే కృషిలో వస్తుతులు కూడా పాల్గొనాలని ఆయన అన్నారు.

దేశ ఆర్థిక పరిస్థితి చిత్రంగా ఉన్నదనీ, దీనిని ఒక మాటలో నిర్వచించలేమనీ, ఆర్థికమాంద్యం, ద్రవ్యోల్బణం ఇవిరెండూ ఏకకాలంలో వ్యాపిస్తున్నవని ఆయన అన్నారు.

లోటుబడ్జెట్లు రూపొందించి డబ్బును కుప్పలు తిప్పలుగా సృష్టిస్తున్నప్పటికీ పెట్టుబడికి తగినంత ధనం లభించడం లేదనీ పెట్టుబడుల మార్కెట్‌లో వివరీతమైన మాంద్యం ఏర్పడినదనీ, బోర్డుగా వాటాలు జారీచేయడం కష్టసాధ్యమై పోయినదనీ ఆయన అన్నారు.

డబ్బు ఇంతగా చలామణిలోకి వస్తున్నప్పటికీ ఆర్థిక ఇబ్బంది ఎందుకు ఏర్పడుతున్నదో వివరించడం కష్టమనీ, వ్యవసాయోత్పత్తుల ధరలు పెరిగిపోతున్నందున ఈధనాన్ని చాలా వరకు గ్రామీణ రంగమే తినేస్తున్నదనీ, ఈ ధనాన్ని పారిశ్రామిక రంగంలో పెట్టుబడి పెట్టడానికి ముందుకురావడం లేదనీ పరిశ్రమలలో పెట్టుబడి పెట్టడానికి పట్టణ రంగంలోని వారి వద్ద తగినంత పెట్టుబడిలేదని ఇంత డబ్బు చలామణిలోకి వస్తున్నా ఈ విధంగా పరిశ్రమలకు పెట్టుబడి పెట్టడానికి నిధులు లభించడంలేదని ఆయన వివరించారు.

రిజర్వు బ్యాంకు ఇతోధికంగా రుణాలు ఇచ్చిన పక్షంలో ఉత్పత్తిపెంచడంద్వారా ద్రవ్యోల్బణాన్ని అరికట్టవచ్చుగాని దురదృష్ట వశాత్తు రిజర్వు బ్యాంక్ ఈవద్దతి అవలంబించడం లేదని శ్రీ బిల్లా అన్నారు.

సూర్యాపేటలో కబ్ మాస్టర్ల శిక్షణ శిబిరం

సూర్యాపేట, జూలై 16

భారత స్కౌట్లు-గైడ్ల రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిషనర్ శ్రీ సి. హెచ్. కె. సిద్ధాంతి సూర్యాపేటలో ప్రభుత్వ బేసిక్ ట్రైయినింగ్ స్కూలులో వారంరోజులపాటు కబ్ మాస్టర్ల శిక్షణ శిబిరం నిర్వహించారు. 85 మంది అభ్యర్థులు ఈ శిబిరంలో పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమం వివరిరోజులపనత నెల 12వ తేదీన నల్లగొండ జిల్లావిద్యాశాఖాధికారి శ్రీమతి ఇందుమతి ఆరాధగమ్, జిల్లా కార్యదర్శి శ్రీ సి. వెంకటరెడ్డి శిబిరాన్ని సందర్శించి అభ్యర్థులకు సర్టిఫికెటులు బహూకరించారు.

పోత ఉక్కుపరికరాల ఫ్యాక్టరీ సిబ్బంది సంఘ ఎన్నికలు

హైదరాబాద్, జూలై 16

పోత ఉక్కు పరికరాల ఫ్యాక్టరీ ఉద్యోగుల సంఘ కార్యవర్గానికి ఈ దిగువ వారు ఎన్నికైనారు- అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు వి. వీరేశం, జి. సత్యనారాయణ సింగ్, జి. రాములు, ప్రధాన కార్యదర్శి శ్రీ యం. నారాయణరావు, సహాయకార్యదర్శి శ్రీ బి. రాములు, కార్యదర్శి శ్రీ సి. హెచ్. నరసింగరావు ఆర్గనైజింగ్ సెక్రటరీలు శ్రీ టి. రామానుజాచారి, శ్రీ కె. మల్లప్ప, హెల్త్ సెక్రటరీ డి. బెంజిమన్, కోశాధికారి శ్రీ వి. సత్తెయ్య, సభ్యులు:- శ్రీయుతులు వి. యాదయ్య, యం. ఎస్. నరసింహ, సి. హెచ్. లీలా ప్రసాద్, కె. లూకాస్, టి. రమేశ్‌కుమార్, డి. డి. కుమార్, పి. నరసింహ, కె.గణేశ్ రాజ్, ఎస్. భాస్కర్, బి. సుదర్శన్; సలహాదారు శ్రీ ఎస్. యం. రాజస్వామి (మున్సిపల్ కౌన్సిలర్) సంఘ ఎన్నికల సందర్భంలో జరిగిన సంస్థ సర్వసభ్య సమావేశానికి శ్రీ వి. వీరేశం అధ్యక్షత వహించారు.

ఆర్. టి. సి. స్టాఫ్ యూనియన్ ఎన్నికలు

సికిందరాబాద్, జూలై 15

ఆర్.టి.సి. స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం శ్రీ యస్. క్లెమెంట్స్ అధ్యక్షతన నిన్న ఇక్కడ జరిగినది. నూతనసంవత్సరానికి జరిగిన ఎన్నికలలో ఈ దిగువ పేర్కొన్నవారితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

మాజీ మేయర్ శ్రీ యం ఆర్. శ్యామరావు అధ్యక్షుడు, కార్పొరేషన్ స్థాయీ సంఘాధ్యక్షుడు శ్రీ రాజలింగయ్య కార్యనిర్వాహక అధ్యక్షుడు కరారి అప్పారావు, యస్. క్లెమెంట్స్, బి. నర్సింగరావు ఉపాధ్యక్షులు, కె. వెంకట నారాయణ ప్రధాన కార్యదర్శి, బి. యస్. రాజయ్య, యం.ఏ. హాబీద్ సహాయ కార్యదర్శులు, సి. సుస్సాయ్, జె.డి. జేకబ్, యం. ఆర్. లింగం సంఘటనా కార్యదర్శులు, నరసింహ కోశాధికారి.

అరబ్ లనురష్యానుండి వేరుచేయాలని చైనా యత్నాలు

న్యూఢిల్లీ, జూలై 16 (యు.యస్.ఐ)

ఇటీవల పశ్చిమ ఆసియా యుద్ధంలో సోవియట్ వైఖరి పాత్రపట్ల అరబ్ రాజ్యాలలో కలిగిన తీవ్ర అసంతృప్తిని వినియోగించుకొని తమ పలుకుబడి పెంచుకోవాలని పెకింగ్ ప్రభుత్వం సర్వవిధాలా యత్నిస్తున్నది.

పాలస్తీనా విమోచనా వైఖరిని అభివృద్ధిచేసి, ఆయుధాలు సమకూర్చటంలో మరే ఇతర దేశంకన్నా తాము హెచ్చుగా తోడ్పడిన విషయం చైనా పదేపదే ప్రచారం చేసుకొంటున్నది.

పాలస్తీనా సమస్యకు ముప్పుందు అంతర్జాతీయ రంగంలో ప్రాధాన్యం ఏర్పడగలదని 1950లోనే చైనా గ్రహించింది. అరబ్ వర్గాలలో తమ పలుకుబడి పెరగడానికి తోడ్పడగలదని చైనా గమనించింది.

అప్పటినుండి అరబ్ వర్గాలలో "సామ్రాజ్యవాద వ్యతిరేకత" ప్రత్యేకించి అమెరికాపట్ల వ్యతిరేకతను చైనా ప్రచారంచేస్తూ వచ్చింది. రష్యాతో వివాదం అనంతరం అరబ్‌లలో రష్యా వ్యతిరేక ప్రభావం ఇనుమడింపచేసింది.

ఇక రష్యాకు, పశ్చిమ ఆసియాలో పరిమిత యుద్ధం విస్తృత పోరాటం సూరుమందనే భయం ఉన్నందున కొంత వెనుకంజ వేయవలసి వచ్చింది. చైనాకి అటువంటి భయం, బాధయాలు లేవు. అదేగాక, మధ్యప్రాచ్యంలో జరిగే యుద్ధంవల్ల చైనాకు ప్రత్యక్షంగాఎలాగే నష్టంకూడా లేదు.

1955లో బాండుంగ్ మహాసభజరిగే వరకు అరబ్-ఇజ్రాయిల్ వివాదంలో చైనా ఖచ్చితమైన వైఖరిఅవలంబించనే లేదు.

నేడు అరబ్‌లపట్ల చైనాకు నిజమైన సానుభూతికన్నా, అమెరికా, రష్యాల పలుకుబడి అంతరింపజేసి, తమ ప్రభావం పెంపొందేలా చేసుకోవాలన్నదే ప్రధాన లక్ష్యంగా కనిపిస్తున్నది.

ఎమ్. ఎ. (ప్రీవియస్) పరీక్షా ఫలితాలు

HYDERABAD, July 16.

The Following is the Provisional List of successful candidates, at the M A (Previous) in Telugu, of the Osmania University held during April/May 67

The following have passed:

226 27 28 29 30 31 32 34 35 36 37 38 39 40 41 42 43 44 46 48 49 50 51 53 54 56 57 59 60 61 62 63 64 65 70 71 72 73 75 76 77 78 79 81 82 84 85 86 87 88 89 93 94 95 97

303 04 05 09 12 13 14 15 16 17 18 19 21 22 23 24 25 26 31 32 33 34 35 38 39 41 43 and 44.

The result of Roll No. 233 will be announced later.

N.B. The Memorandum of Marks of the above examination will be sent to the Principals of respective Colleges after July 27

Diploma In Physical Education Results

The following is the Provisional List of successful candidates at the Diploma in Physical Education of the Osmania University, held during May 67.

DISTINCTION IN ORDER OF MERIT

43 — K. Sambi Reddy; 48 — Mohammed Abdul Wahab, 21 — R. Prabhaker and 12 — K. Venugopalan.

PASS CLASS

2 4 5 6 7 9 10 11 13 14 15 16 18 19 20 22 23 24 26 27 28 33 34 35 36 37 39 40 41 42 44 45 46 47 49 50 51 52 53 54 55 56 57 58 59 60 61 63 72 73 75 76.

The results of the following candidates are withheld

1 8 29 31 32 74

N.B The Memorandum of Marks of the above examination can be obtained from the Principal, College of Physical Education, Hyderabad, after July 21.

Civil Judicial Part II Test Results

HYDERABAD, July 16

The following candidates are provisionally declared to have passed the Civil Judicial Test Part II conducted by A P. Public Service Commission in May 1967·

3031

3149 51 54 55

3333 35 40 42 57 59 63

3683 85 92

3779 85

3960 66 69 73 76 77 87 96

4227

4624 27 27-A 33 34 35 37 43 45 48 49 56 57 62 64-A 66-A 67 69 73 74

4831 37 44 46

5111 28 69

5289

5439 56 65

5649 54 57 69 73 88

6478 79 80

6612 93 95 96 98

6780 81 83 84

6892 94 97 18-A

6906 07 11 12 14 17 18 19 20 21 9,

7021-A 93 94

7491

7707 13

7820 23 27 34 36 39 40 71.

N B The results of the two candidates with register Nos 4203 and 4347 have been withheld.

Accounts Test Results

63 65

284 85

375 78

559 60 61 62 63

955 60 61 62 63 64 65 72 73 74 76 77 78 79 82 83 84 85 86 88 89 90 91 92

1085 88

1139

1261 62 63 67

1463

1604 76

1708 92

1841 42 43 45 and 46

Diploma In Physical Education Results

HYDERABAD, July 16

The following is the provisional list of the register numbers of the candidates who appeared for the Under Graduate Diploma in Physical Education Examination conducted by the Commissioner of Government Examinations, Government of Andhra Pradesh, during April 1967 and are declared to have passed the examination.

REGULAR CANDIDATES

FIRST CLASS: 36 only.

SECOND CLASS: 11 12 15 16 18 23 25 29 30 32 34 40 41 42 45 61. 101 04 21 37 42 and 56.

THIRD CLASS: 1 2 3 5 6 7 8 9 10 13 17 19 21 22 24 26 27 28 31 33 35 37 38 39 43 44 46 47 48 49 50 51 52 53 54 55 56 57 58 59 62 63 64 65 67 68 69 70 71 72 73 74 75 76 77 78 79 80 84 85 86 88 89 90 93 94 96 97 98 99. 100 03 06 08 09 10 11 12 13 14 15 16 17 19 20 22 23 25 27 28 29 30 31 32 33 34 36 38 41 43 47 49 50 52 53 54 55 57 59 62 64 66 68 70 71 72 76 77 78 82 83 84 85 86 87 88 89 and 91.

PRIVATE CANDIDATES

FIRST and SECOND CLASS: Nil.

THIRD CLASS: 192.

202 04 06 10 11 13 15 16 19 28 33 35 37 38 39 40 41 42 44 46 47 49 50 and 53.

The results of the following candidates are kept in abeyance: 209 231 and 252.

అమెరికా పైలట్లు తప్పించుకొనడానికి తోడ్పడితే బహుమతి

సైగాన్, జూలై 16 (ఏయిపి)

ఉత్తరవియత్నామ్ భూభాగంపై కూలిపోయిన అమెరికా విమానాల పైలట్లు తప్పించుకొనడానికి సురక్షితంగా తిరిగిరావడానికి తోడ్పడినవారికి ఉత్తర వియత్నామ్ పౌరులకు 50 తులాల బంగారం చొప్పున బహుమతి ఇస్తామని అమెరికా ప్రకటించినది.

ఈ ప్రకటనను వివరిస్తున్న కోటి 60 లక్షల కరపత్రాలనువిమానాల ద్వారా ఉత్తర వియత్నామ్ దక్షిణ రాష్ట్రాల భూభాగంపై వెదజల్లారు.

ఉస్మానియా మెట్రిక్

ఇంగ్లీషు, ఉర్దు, హిందీ, తెలుగు మీడియంలు

అతి సులభమైన మెట్రిక్

కాలాలాతీతలకు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం

ఉస్మానియా పి. యు. సి. (సైన్స్), హెచ్. ఎస్. సి. (సప్లిమెంటరీ) తరగతులు ముమ్మరంగా సాగుచున్నవి.

నమ్మకంతో అడ్మిషన్ పొందండి. ఆంధ్రప్రదేశ్‌లో మేటివిద్యాసంస్థ

ప్రాస్పెక్టస్ రు. 1/-

ఎవరెస్ట్ ట్యుటోరియల్ కాలేజ్

హెడ్డాఫీసు: పత్తర్‌గట్టి జూబ్లీ పోస్టాఫీసు ఎదుట

మండి మీర్ ఆలంరోడ్. హైద్రాబాద్. ఫోన్: 46458.

బ్రాంచి: ఆబిడ్స్: జమరుద్ మహల్ థియేటర్ వద్ద

నిజాంజీస్ కాంపౌండ్ (కి మసెస్) హైద్రాబాద్. ఫోన్ : 38086

(IZRA)

ఎల్. సి. ఇ., ఎల్. ఎమ్. ఇ; ఎల్. ఇ. ఇ.

1967 మరియు 1968 మేలలోజరిపే ప్రవేశపరీక్షకు తరగతులు ముమ్మరంగా సాగుచున్నవి. అర్హతగల మెట్రిక్యులేట్లు ప్రయివేటుగా హాజరు కావచ్చును.

ఏరోనాటికల్ ఇంజనీరింగ్

పార్ట్ 1కు మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణులైనవారు. పార్ట్ 2కు పి. యు. సి లో ఉత్తీర్ణులైనవారు అర్హులు. సూపర్‌వైజర్ పదవులలో నియామకానికి ఏరోనాటికల్ యోగ్యత బి. ఇ.కి సమానమైనది తరగతులు ప్రారంభమైనవి.

ఎ. ఎమ్. ఐ. ఇ. స్టూడెంట్‌షిప్ మరియు సెక్షన్ "ఎ", టర్నర్ - ఫిట్టర్ - వైర్‌మెన్ - ఎలక్ట్రీషియన్‌లలో పూర్తి అడ్మిషన్లు గలవు.

ప్రాస్పెక్టసు ఖరీదు రు. 1/- నెలసరి పద్దతిన ఫీజు చెల్లించాలి

ఎ. బి. ట్యుటోరియల్ కాలేజ్

ట్రూప్‌బజార్, హైదరాబాద్-1. ఫోన్; 52726

(BAP)

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

డైరెక్టర్ డివిజన్

టెండర్ నోటీస్

1. హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పేర, పత్తర్‌గట్టి బ్రాంచి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్‌లో కోరబడిన పైకం క్రింద డిపాజిట్ చెల్లించి చలాన్ టెండరుకు జతపరుస్తూ, నిర్ణీతఫారంలో సీలుడు విడి టెండర్లు 22-7-67 సాయంత్రం 4-00 గంటల వరకు అందునట్లు కోరుచున్నారు. పదరు టెండర్లు వీలయ్యే యెడల అదేరోజు సాయంత్రం 4-30కు తెరుస్తారు.

2. టెండర్ షెడ్యూల్‌కు దరఖాస్తు 19-7-67 వరకు తీసుకోబడును టెండర్ షెడ్యూల్ ఖరీదు చెల్లించి చలాన్ చూపించి 20-7-67 నుండి 21-7-67 వరకు దిగువ సంతకం చేసినవారి కార్యాలయంలో టెండర్ షెడ్యూల్ పొందవచ్చును.

3. ఏ విధమైన కారణం చూపించక ఏ టెండరయినా లేక అన్ని టెండర్లు అంగీకరించుట లేక నిరాకరించుటకు స్థాయీసంఘానికి హక్కు గలదు.

వ.సం.	వివరములు	అంచనా పైకం	ధరావతు	ఖరీదు	గడువు
1.	మంగల్ హాట్‌లో 4 సీట్ల మరుగు దొడ్డి నిర్మించుట.	5,000/-	125/-	3/-	2 నెలలు
2.	మంగల్‌హాట్, హా 8 జనవాడలో 4 సీట్ల మరుగుదొడ్డి నిర్మించుట.	5,000/-	125/-	3/-	2 నెలలు
3.	జమిస్తాన్‌పూర్, శాస్త్రినగరులో 6 సీట్ల మరుగుదొడ్డి నిర్మించుట.	7,000/-	175/-	3/-	2 నెలలు
4.	యాకుత్‌పురాలో ఇంటి నెంబరు 17-3-బి. నుండి 164 వరకు ఎస్. డబ్ల్యు. డ్రెయిన్ నిర్మించుట.	4,800/-	115/-	2/-	ఒక నెల
5.	యాకుత్‌పురాలో ఇంటి నెంబరు 17-3-బి. నుండి 116 నుండి 101

వేతనాల స్తంభనకు కార్మిక, పామపక్షవర్గాల ప్రాతికూల్యం, కాంగ్రెస్ వాణిజ్యవర్గాల సమర్థన

న్యూఢిల్లీ, జూలై 16 (యు.ఎన్.ఐ)

ఇటీవల ఢిల్లీలో జరిగిన ముఖ్య మంత్రుల సమావేశం చర్చించిన వేతనాల స్తంభన ప్రతిపాదనను దేశవ్యాప్తంగా కార్మికనాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

యు.ఎన్.ఐ. వార్తాసంస్థ జరిపిన సర్వేలో ఈవిషయం తెలిసింది.

కార్మిక నాయకులు, వామపక్షాల నాయకులు ఈప్రతిపాదనను వ్యతిరేకింతగా, పారిశ్రామిక వాణిజ్యవర్గాల వారు కాంగ్రెస్ నాయకులు, తదితర మితవాద వర్గాలవారు దానిని సమర్థిస్తున్నారు.

వేతనాల స్తంభన అనేది "వేతనాలు, లాభాలు, ధరల స్తంభన" కార్యక్రమంలో భాగమైనా, ఆచరణలోకి వచ్చేసరికి వేతనాల స్తంభన మాత్రం జరుగుతుందనీ, లాభాలు, ధరలను, స్తంభింపచేయడం ప్రభుత్వానికి సాధ్యపడలేదని కార్మిక వర్గాలవారు భావిస్తున్నారు.

రాజకీయ, కార్మిక, పారిశ్రామిక రంగాలలో ప్రముఖులలో కొందరి అభిప్రాయాలు దిగువ విధంగా ఉన్నాయి.

నంబూద్రిపాద్ వ్యతిరేకత

కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ యిలా అన్నారు:

"ప్రస్తుత పరిస్థితులలో ధరలు, అంచాలు, వేతనాల స్తంభన అనే ప్రతిపాదనఅర్థరహితం.ధరలు పెరగటమనేది హానాత్పరిణామం కాదు. గత దశాబ్దంగా ఇది కొనసాగుతున్నది.

ధరల స్థిరీకరణ గురించి తరుచుగా ప్రసంగాలు వింటున్నారు. ధరలుఅసాధారణంగా పెరుగుతున్నాయనే విషయాన్ని సమగ్రంగా పరిశీలించి నిర్ధారణ చేయనిదే ఇవ్వడేచర్య సాధ్యమని ఎవరూ విశ్వసించలేకపోవడం లేదు.

అందుచేతనే ప్లానింగ్‌పై ప్రధానికి సమర్పించిన పత్రంలోమౌలికసమస్యలను అమూలాగ్రం పునఃపరిశీలనజరపవలసిన సమయం వచ్చిందని వివరించారు.

ఆంధ్ర ముఖ్యమంత్రి సమర్థన

ఈ ప్రతిపాదనవల్ల ధరల పెరుగుదలను అరికట్టడం, ప్రజాశ్రేయ వనరులు దెబ్బతినకుండా నిలబెట్టుకోవటం సాధ్యపడగలదని ఈ ప్రతిపాదనను సమర్థిస్తున్నట్టు ఆంధ్ర ముఖ్యమంత్రి అన్నారు. అయితే బృహత్తరమైన సమస్యత్యాంతనిశితంగా పరిశీలించటం అవసరం. సవ్యంగా ఈ ప్రతిపాదన అమలులోకి రావటానికై పెట్టుచర్యలను గైకొనవలసి ఉన్నది" అని అయన అన్నారు.

యు. పి. ఆర్థికమంత్రి వ్యతిరేకత

వేతనాల స్తంభనవల్ల కార్మిక వర్గానికి నష్టం. పెట్టుబడిదారులకు లాభాలు గుతాయని ఉత్తరప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీరామ్‌స్వరూప్ వర్మఅన్నారు. అదాయంపైన, ఖర్చుపైన, అన్నిటికి మించి ధరలపై అదుపుఉండాలి. ప్రస్తుత కరెన్సీ స్థానే కొత్త కరెన్సీ ప్రవేశపెట్టడంవల్ల గుప్తనిధులు వెలుచగలవని 1600కోట్ల మేరకు అరూపంలో ధనం ఉన్నదనీ అయన అన్నారు.

ఉత్తర ప్రదేశ్‌లోని సంయుక్తదళ ప్రభుత్వ మంత్రులలో ఫలువురు వేతనాల స్తంభనను వ్యతిరేకిస్తున్నారు.

వాసవదా వ్యతిరేకత

ఐ. ఎన్. టి. యు. సి.కి అనుబంధ సంస్థఅయిన ఇండియన్ రైల్వేమెన్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. వాసవదా యిలా అన్నారు:-

జీవనవ్యయం ఒకవైపున పెరుగుతూ ఉత్పత్తి అధికమౌతున్న తరుణంలో వేతనాలు స్తంభింపచేయాలనే ప్రతిపాదనకు నేను సమ్మతించజాలను. మీవల్ల కార్మికులలో ఉత్సాహం నశించి, ఉత్పత్తి పెంచాలనే ఆసక్తి అంతరిస్తుంది కరువుభత్యం జీవనవ్యయంతో ముడిపడి ఉన్నందున, ధరలు తగ్గితే దానికదే కరువుభత్యం తగ్గుతుంది. అందుచేత ధరలు తగ్గించటానికై ప్రభుత్వం ప్రజలు కృషి చేయాలి.

గుజరాత్ కార్మిక నాయకుల వ్యతిరేకత

గుజరాత్ ఎ.ఐ.టి. యు. సి. నాయకుడు శ్రీ వి. డి. గాంధీ ఇలా ప్రకటించారు. "ధరలు తగ్గించే ఏ ప్రతిపాదనకైనా మేము సమర్థిస్తాము. ఏ రూపంలో అయినాసరే వేతనాలు స్తంభింపచేసే ప్రతిపాదనకు ప్రతిఘటించి పోరాడుతాము. ఇప్పటి ప్రభుత్వం ధరలకు స్థిరీకరించ జాలదు. అదుచేత మురార్జీ విధానం అమలు జరిగితే ధరలు మాత్రమే స్తంభించి పోతాయి.

పనిస్తంభన తప్పదు

వేతనాలను స్తంభింప చేయడానికి, ప్రభుత్వం పూనుకుంటే పనిని స్తంభింప చేయడానికి కార్మికులు పూనుకుంటారని రేపూర్ జిల్లా జాతీయసమాఖ్య అధ్యక్షుడు శ్రీ యస్. ఆర్. కులకర్ణి హెచ్చరించారు.

జీవనవ్యయం పెరుగుదలకు అనుగుణంగా కరువుభత్యాన్ని హెచ్చించకుండా తప్పించుకోవడానికి ప్రభుత్వం వేతనాల స్తంభన పేరుతో నాటకమాడుతున్నదని ఆయనఅన్నారు.

ధరల పెరుగుదలను అరికట్టి, లాభాలను కూడా అరికట్టగల్గితే వేతనాలను స్తంభింప జేయాల్సిన అవసరం ఉండదని ఆయన అన్నారు.

కార్మికులు ఉద్యోగుల వాస్తవ వేతనాలు తగ్గిపోయినవనే విషయం అందరికీ తెలిసినదే యుద్ధానికిపూర్వంవాస్తవ వేతనాల స్థాయికంటె నేడు ఎంతో తగ్గిపోయినవి వేతనాలను ఇదివరకే స్తంభింపజేశారు. కాబట్టి ఇంకా తగ్గించడానికి ఏమి మిగిలినదని శ్రీ కులకర్ణి ప్రశ్నించారు.

తీవ్ర ప్రతిఘటన

వేతనాల స్తంభనకు ప్రభుత్వంపూనుకొనే పక్షంలో దేశంలో ఉన్న కార్మికుల యావన్మందీ ఏకమై ఈ చర్యను ప్రతిఘటిస్తారని కొంబాయి గిర్నీ కాంగార్ యూనియన్ కార్యదర్శి శ్రీ యస్. జి. పట్కార్ అన్నారు.

తొలుత ధరల స్థంభన

ధరల పెరుగుదలను అరికట్టిధరలను స్తంభింపచేస్తే వేతనాలు వాటంతటవే స్తంభిస్తాయని ఏకాదిపాటు ధరలను స్తంభింపజేసి చూడమని ఐ. ఎన్. టి. యు. నాయకుడు శ్రీ త్రివేదీ ప్రభుత్వానికి సూచించారు.

ఎగవేతకు సాకు

ప్రభుత్వోద్యోగులకు హెచ్చుకరువు భత్యం ఇవ్వకుండా ఎగవేయడానికే ప్రభుత్వం వేతనాల స్తంభన అనే వాదనను లేవదీసినదని ఒరిస్సా హిందుమజ్దూర్ సభనాయకుడు లోక్ సభ సభ్యుడు శ్రీ కాంకే బిహారీదాసి అన్నారు.

ప్రభుత్వ రంగంలో పైన్ వేటు రంగంలో అత్యంత క్రమశిక్షణాయుతంగా వ్యవహరించడం ద్వారా మాత్రమే ధరలు, లాభాలు విషయంలో సమీకృత విధానాన్ని అమలు చేయగలమనీ ఆర్థిక వ్యవస్థను సవ్యస్థితం చేయగలమనీ, ఇది జరిగినంతవరకు వేతన స్తంభన గురించి ప్రభుత్వం తెలుపుతున్న కబుర్లకు ఎవ్వరు విశ్వసించరని ఆయన అన్నారు.

చేతకాని ప్రభుత్వం

"అనివిధిక పాల్పడే ప్రభుత్వం, దుకాణా పూరితులైన వర్తకులు ఉండగా ధరలను అదుపులో పెట్టడం సాధ్యంకాదు. కాబట్టి వీరు సులభంగా చేయగలిగినది వేతనాల స్తంభనయే" అని హైదరాబాద్ హిందు మజ్దూర్ సభ నాయకుడు వి. యస్. మహాదేవసింగ్ అన్నారు.

వేతనాలు స్తంభింప చేయలేమని ప్రధాన మంత్రి, ప్రణాళికా మంత్రి ఉభయులూ స్పష్టంగా హామీ ఇచ్చినతరుణాతకూడా ఉప ప్రధాని మొరార్జీ ఈ విషయంలో అనవసరమైన విచారం లేవదీస్తున్నారని. ధరలను ఎలాగూ అదుపులో పెట్టలేరు కాబట్టి ఆయనవేతనాల స్తంభనకు పూనుకున్నారని శ్రీ మహాదేవ్ సింగ్ అన్నారు.

సంపన్న దేశమైన బ్రిటన్‌లో వేతనవిధానాన్ని పెక్కుమంది ప్రశంసిస్తూన్నారనీ వర్ధమాన దేశమైన మన దేశంలో ఈ విధానం ఆచరణ సాధ్యం కాదని మహాదేవ్ సింగ్ అన్నారు.

ఐ. ఎన్. టి. యు. సి.కి అనుబంధ సంస్థఅయిన ఇండియన్ రైల్వేమెన్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. వాసవదా యిలా అన్నారు:-

జీవనవ్యయం పెరుగుదలకు అనుగుణంగా కరువుభత్యాన్ని హెచ్చించకుండా తప్పించుకోవడానికి ప్రభుత్వం వేతనాల స్తంభన పేరుతో నాటకమాడుతున్నదని ఆయనఅన్నారు.

ధరల పెరుగుదలను అరికట్టి, లాభాలను కూడా అరికట్టగల్గితే వేతనాలను స్తంభింప జేయాల్సిన అవసరం ఉండదని ఆయన అన్నారు.

కార్మికులు ఉద్యోగుల వాస్తవ వేతనాలు తగ్గిపోయినవనే విషయం అందరికీ తెలిసినదే యుద్ధానికిపూర్వంవాస్తవ వేతనాల స్థాయికంటె నేడు ఎంతో తగ్గిపోయినవి వేతనాలను ఇదివరకే స్తంభింపజేశారు. కాబట్టి ఇంకా తగ్గించడానికి ఏమి మిగిలినదని శ్రీ కులకర్ణి ప్రశ్నించారు.

తీవ్ర ప్రతిఘటన

వేతనాల స్తంభనకు ప్రభుత్వంపూనుకొనే పక్షంలో దేశంలో ఉన్న కార్మికుల యావన్మందీ ఏకమై ఈ చర్యను ప్రతిఘటిస్తారని కొంబాయి గిర్నీ కాంగార్ యూనియన్ కార్యదర్శి శ్రీ యస్. జి. పట్కార్ అన్నారు.

తొలుత ధరల స్థంభన

ధరల పెరుగుదలను అరికట్టిధరలను స్తంభింపచేస్తే వేతనాలు వాటంతటవే స్తంభిస్తాయని ఏకాదిపాటు ధరలను స్తంభింప జేసి చూడమని ఐ. ఎన్. టి. యు. నాయకుడు శ్రీ త్రివేదీ ప్రభుత్వానికి సూచించారు.

ఎగవేతకు సాకు

ప్రభుత్వోద్యోగులకు హెచ్చుకరువు భత్యం ఇవ్వకుండా ఎగవేయడానికే ప్రభుత్వం వేతనాల స్తంభన అనే వాదనను లేవదీసినదని ఒరిస్సా హిందుమజ్దూర్ సభనాయకుడు లోక్ సభ సభ్యుడు శ్రీ కాంకే బిహారీదాసి అన్నారు.

ప్రభుత్వ రంగంలో పైన్ వేటు రంగంలో అత్యంత క్రమశిక్షణాయుతంగా వ్యవహరించడం ద్వారా మాత్రమే ధరలు, లాభాలు విషయంలో సమీకృత విధానాన్ని అమలు చేయగలమనీ ఆర్థిక వ్యవస్థను సవ్యస్థితం చేయగలమనీ, ఇది జరిగినంతవరకు వేతన స్తంభన గురించి ప్రభుత్వం తెలుపుతున్న కబుర్లకు ఎవ్వరు విశ్వసించరని ఆయన అన్నారు.

చేతకాని ప్రభుత్వం

"అనివిధిక పాల్పడే ప్రభుత్వం, దుకాణా పూరితులైన వర్తకులు ఉండగా ధరలను అదుపులో పెట్టడం సాధ్యంకాదు. కాబట్టి వీరు సులభంగా చేయగలిగినది వేతనాల స్తంభనయే" అని హైదరాబాద్ హిందు మజ్దూర్ సభ నాయకుడు వి. యస్. మహాదేవసింగ్ అన్నారు.

వేతనాలు స్తంభింప చేయలేమని ప్రధాన మంత్రి, ప్రణాళికా మంత్రి ఉభయులూ స్పష్టంగా హామీ ఇచ్చినతరుణాతకూడా ఉప ప్రధాని మొరార్జీ ఈ విషయంలో అనవసరమైన విచారం లేవదీస్తున్నారని. ధరలను ఎలాగూ అదుపులో పెట్టలేరు కాబట్టి ఆయనవేతనాల స్తంభనకు పూనుకున్నారని శ్రీ మహాదేవ్ సింగ్ అన్నారు.

సంపన్న దేశమైన బ్రిటన్‌లో వేతనవిధానాన్ని పెక్కుమంది ప్రశంసిస్తూన్నారనీ వర్ధమాన దేశమైన మన దేశంలో ఈ విధానం ఆచరణ సాధ్యం కాదని మహాదేవ్ సింగ్ అన్నారు.

గోరుచుట్టుపై రోకటి పోటు

వేతనాలను చివరకు ఇంక్రిమెంట్లను స్తంభింపజేయాలని మొరార్జీ దేశాయి చేస్తున్నయత్నంఅభివృద్ధినిరోధకమైనదిమాత్రమేగాక అత్యంత ప్రమాదకరమైనది కూడా ఇప్పటికే కరవేగంతో పతనమవుతున్న ఉద్యోగుల జీవనస్థాయికి ఇది గొడ్డలి పెట్టువంటిదని కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య ఆంధ్రశాఖ అధ్యక్షుడు శ్రీ యస్. సత్యనారాయణరెడ్డి అన్నారు.

వేతనాల స్తంభన ప్రతిపాదనను ఏ. ఐ. టి. యు. సి. నాయకుడు శ్రీ మక్దూమ్ మొహియొద్దీన్ వ్యతిరేకించారు.

జీవన వ్యయంలో పెరుగుదల స్థాయికి వేతనాలను కూడా పెంచడమే ప్రస్తుత కర్తవ్యమని మక్దూమ్ అన్నారు.

అసాధ్యం

"వేతనాల స్తంభన సాధ్యపడుతుందే పని కాదు ఏకైకా స్తంభింప జేయాలంటే మిరలు, పెరుగుదల అనేది ఉండాలి వేతనాలలో మిగులు ఎక్కడ ఉన్నది" అని బరిస్టర్ అడ్వొకేట్ జనరల్ శ్రీ అశోక్ దాస్ అన్నారు.

ఉత్పత్తిపై మన ప్రభుత్వానికి ఆధిపత్యం లేదు కాబట్టి ధరలను కూడా అదుపులో పెట్టజాలదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోనిపారిశ్రామికవాణిజ్య వర్గాల వారు వేతనాల స్తంభన ప్రతిపాదనపట్ల హర్షిస్తున్నట్లు కనిపిస్తున్నది. ధరలు-వేతనాలు-లాభాలు- డివిడెండ్ల స్తంభన గురించి శ్రీ మొరార్జీదేశాయ్ సర్వత్ర తరుణంలో ప్రతిపాదన చేసారని అఖిలభారత ఉత్పత్తిదారుల మండలి కార్యదర్శి శ్రీ కె. పౌదరి అన్నారు.

దేశ ఆర్థిక రంగంలో సంక్షోభాన్ని నివారించడానికి మొదటి చర్యధరలను అదుపులో పెట్టడమేనని ధరలను అదుపులో పెట్టాలనుకున్నప్పుడు అందుకు మొదటి చర్య వేతనాలను స్తంభింపజేయడమే కాగలదని ఆయనఅన్నారు.

సకాలంలో వర్షాలు కురుస్తున్నందువల్ల ఆహార ధాన్యాలు వాణిజ్య పంటలలో ఎక్కువ దిగుబడి ఉండవచ్చు. ఎక్కువ పంట లభించినపుడు ఆ సరుకుల ధరలు తగ్గుతాయి. ఐతే, వేతనాలను పెంచినట్టయితే ధరలను తగ్గించడం కష్టసాధ్యమని శ్రీ పౌదరి అన్నారు.

ఉత్పత్తి వ్యయం విపరీతంగా పెరగడంవల్ల రిజిస్టెంటెంటు అనివార్యం కాగలదు కాబట్టి, వేతనాలను స్తంభింపజేయడమన్నది దీర్ఘకాలిక దృష్టితో చూసినపుడు కార్మికవర్గానికే లాభకరమైనదని ఆయనచెప్పారు. అంతేకాక వేతనాల స్తంభన ఫలితంగా ధరలు తగ్గడంతో, ఉద్యోగుల కొనుగోలు శక్తి పెరుగుతుందనీ. వేతనాల హెచ్చింపు ద్వారా కొనుగోలుశక్తి పెరగడంకన్న ఈవర్ధనలో కొనుగోలుశక్తి పెరుగుదల అధికమని ఆయన అన్నారు.

శ్రీ మొరార్జీదేశాయ్ ప్రతిపాదనను సత్రైనవర్ధతిలో అమలు జరిపినట్టయితే అది "విచక్షణంతమైన చర్య" కాగలదని మధ్యప్రదేశ్ పారిశ్రామిక వేత్తల సంస్థ ప్రతినిధి ఒకరు అన్నారు.

వేతనాల స్తంభనద్వారా జాతీయ ఆర్థికరంగాన్ని మెరుగు పరచుకోవచ్చునని బ్రిటన్ అనుభవం ద్వారా తెలుసుకోవచ్చునని, మన దేశంలో కూడా అట్టి పద్ధతిని అనుసరించినట్టయితే ధరలు నిలకడగా ఉండడానికి తోడ్పడగలదని ఆయన చెప్పారు.

వేతనాలస్తంభన ప్రతిపాదన వల్ల అసంతృప్తి వెల్లడైనప్పటికీ, లాభాల స్తంభన ప్రతిపాదనపై వాటాదారులు పెద్దగా విచారించ బోరని కటక్‌లో ఒక బ్యాంకు యజమాని చెప్పారు. లాభాలను, డివిడెండ్లను స్తంభింపచేయడం పరోక్షంగా ఆ కంపెనీలకే ప్రయోజనకరమనీ, ఆ మొత్తాన్ని కూడా పెట్టుబడి క్రింద ఉపయోగించుకోవచ్చునని ఆయన అన్నారు.

బొంబాయి పారిశ్రామికవేత్త అనుమానం

దేశంలో ప్రస్తుత ఆర్థిక లాభాలు వివిధ స్థితుల దృష్టితో చూసినట్టయితే, ధరలు-వేతనాలు-లాభాలను స్తంభింపచేయడమన్నది ఒక విధంగా సిద్ధాంతపరంగానే ఉంటుందని బొంబాయి పారిశ్రామికవేత్త, అఖిల భారత ఉత్పత్తిదారుల మండలి మాజీ అధ్యక్షుడు అయిన శ్రీ మొరార్జీ వైద్య అన్నారు.

బ్రిటన్‌లో ధరలు - వేతనాలను స్తంభింపచేసారంటేఅక్కడ అధికారంలో ఉన్న లేబర్ పార్టీ ప్రభుత్వానికి కార్మిక సంఘాల మద్దతు పూర్తిగా కలదనీ. వాని మన దేశంలో ఆ ప్రతిపాదనను అమలు పరచడానికి ప్రభుత్వాన్ని కార్మిక సంఘాలు పూర్తిగా బలపరుస్తాయన్న సూచనలు లేవని ఆయన చెప్పారు.

ప్రభుత్వం ఎన్ని నివాదాలు, ప్రకటనలు చేసినప్పటికీ, ధరలను అదుపులోకి కొనిరాలేనంతకాలం, వేతనాల స్తంభనకు అంగీకరించాలని కార్మిక వర్గాన్ని కోరడం న్యాయం కాదని శ్రీ వైద్య అన్నారు.

ధరలు-వేతనాలు, వడ్డీ రేట్లు నిలకడగా లేనప్పుడు, లాభాలను స్తంభింపచేయడం అసాధ్యమని ఆయన అన్నారు

గోవిందరావుపేట హైస్కూల్ టీచర్ల నమ్మె

హైదరాబాద్, జూలై 16 (యుఎన్ఐ)

కొందరు వ్యక్తులు తమతోటి ఉపాధ్యాయునిపై చేయి చేసుకున్నందుకు నిరసనగా వరంగల్ జిల్లా గోవిందరావుపేట జిల్లాపరిషత్తు హైస్కూల్ ఉపాధ్యాయులు ఈవారం ప్రారంభంనుండి తరగతులకు వెళ్ళడం మానివేశారు. పోలీసులు ఈ సందర్భంలో ఎనిమిది మందిని అరెస్టు చేశారు.

ఆర్. థామస్ మృతికి క్రైస్తవ సంఘం సంతాప ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, జూలై 16

రాష్ట్ర ఇండియన్ క్రిస్టియన్ అసోసియేషన్ కార్యవర్గం ఇటీవల జరిగిన సమావేశంలో సంస్థ అధ్యక్షుడు శ్రీఆర్. థామస్ మృతికి సంతాపం ప్రకటిస్తూ సానుభూతి తీర్మానంచేసింది. సమావేశ సభ్యులు శ్రీ థామస్ మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాల పాటు మౌనాన్ని పాటించారు.

సమావేశానికి శ్రీ కె. జోనాథన్ అధ్యక్షత వహించారు.

'పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సిఫార్సులనుఉత్తర్వుగా పరిగణించలేము'

ఉప ప్రధాని దేశాయ్ వివరణ

న్యూఢిల్లీ, జూలై 16 (పి.టి.ఐ)

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చేసిన ప్రతి సిఫార్సు "ఉత్తర్వు"గా పరిగణించడానికి తీసుకోలేదని ప్రభుత్వం ఆ సిఫార్సులతో భిన్నాభిప్రాయం కలిగి ఉండవచ్చునని ఉపప్రధాని మురార్జీదేశాయ్ లోక్‌సభలో అన్నారు.

ఒక విషయంపై ప్రభుత్వానికి పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి వేర్వేరు అభిప్రాయాలు ఉండవచ్చు అన్న విషయంపై నేడు లోక్‌సభలో తర్జనభర్జన జరిగినప్పుడు మొరార్జీ పైవిధంగా అన్నారు.

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ పార్లమెంట్ సంక్షిప్త స్వరూపం కాదా, దాని సిఫార్సులు పార్లమెంట్ సిఫార్సులవంటివేకదా అని శ్రీమతి తారకేశ్వరిసిన్హా ప్రశ్నించారు.

దిగుమతి చేసుకున్న ప్రతిపై నూలు మిల్లు యజమానుల సమాఖ్యపన్ను విధిస్తున్నదని, అందుకు ప్రభుత్వం అనుమతిని తీసుకోలేదని, పన్ను విధించడానికి పార్లమెంట్ సమ్మతి అవసరమని, ఈ విషయంలో ప్రభుత్వం ఏ మి చర్యగైకొన్నదో చెప్పాలని శ్రీ మధులిమాయె ప్రశ్నించారు.

వాణిజ్యశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. ఎమ్. ఖురేషి సమాధానమిస్తూ అటువంటి విమర్శలు తమదృష్టికి రాలేదని అన్నారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఈ విషయంపై సిఫార్స్ చేసినదని, అది తెలియదన్న ఉపమంత్రిపై చర్య తీసుకోవాలని శ్రీ లిమాయె అన్నారు. దానితో సభలో గలాభా చెలరేగినది.

మెదక్ పరిషత్తు స్థాయీ సంఘ సమావేశం

సంగారెడ్డి, జూలై 16

ఇటీవల ఇక్కడ జరిగిన మెదక్ జిల్లా పరిషత్తు సాంఘికసంక్షేమశాఖ స్థాయీ సంఘ సమావేశానికి మెదక్ కలెక్టర్ శ్రీ ఆర్. రామమణి అధ్యక్షత వహించారు. సమావేశానికి స్థాయీసంఘ సభ్యులు, అధికారులు అనధికారులు హాజరైనారు. తీర్థయాత్రలతో బాధపడుతున్న హరిజనరోగులకు నాలుగు నెలలపాటు వైద్యసౌకర్యాలు కల్పించడానికై కమిటీసభ్యులు 90 రూపాయల మొత్తాన్ని మంజూరు చేసారు. సాంఘిక సంక్షేమశాఖ జిల్లాలోని 20 గవర్నమెంట్ హాస్టళ్లకు నిర్వహణ ఖర్చులక్రింద మొదటి నాలుగునెలలకు 30, 25, 55 రూపాయల మొత్తాన్ని మంజూరుచేసినట్టు సమావేశంలో తెలిపారు.

సిద్ధిపేట,జహీరాబాదు, నజారాపేటలలోకి గవర్నమెంట్ గర్ల్స్ హాస్టళ్లు ప్రారంభించాలనీ, రాగోడ్ కంతి గ్రామాలలో నెలకొల్పాలని సమావేశ సభ్యులు సిఫార్సుచేసారు. కంతోలు గ్రామంలోని హైస్కూలులోని హరిజన విద్యార్థులకోసం ఒక హాస్టల్ మంజూరు చేయవలసిందని సమావేశ సభ్యులు జిల్లా సాంఘికసంక్షేమశాఖాధికారిని కోరారు.

భూమి స్వాధీనానికి సంబంధించి వివాదాస్పదమైన కేసులను ఈ నెలాఖరులోగా పరిష్కరించవలసిందని తాసిల్దార్లకు ఆదేశాలు ఇచ్చినట్టు మెదక్ కలెక్టర్ శ్రీ రామమణి సమావేశంలో చెప్పడింపారు.

వాణిజ్య పరిశ్రమలపై పన్నుల భారం తగ్గించాలని విజ్ఞప్తి

దక్షిణాది వ్యాపార ప్రతినిధుల సభ తీర్మానం

హైదరాబాద్, జూలై 16 (పి.టి.ఐ)

పన్నుల భారాన్ని చాలా వరకు తగ్గించాలని, రవాణా చార్జీలను తగ్గించాలని, ఎగుమతులనూ పెంపొందించడానికి సహాయం చేసే విషయంలో ప్రభుత్వవిభాగాలనుసర్దుతులనుక్రమబద్ధం చేయాలని దక్షిణ ప్రాంతం వాణిజ్య, పరిశ్రమల మండలులు, తదితర సంస్థల మహాసభ నేడు విజ్ఞప్తి చేసింది.

మూడురోజులుగాజరుపుకున్న ఈమహాసభ కార్యక్రమాలు నేటి సాయంకాలం సమాప్తమైనాయి. ఆగ్నేయాసియా, పశ్చిమాసియాదేశాలతోఎగుమతివ్యాపారాన్ని పెంపొందించడానికి ప్రత్యేక చర్యలు గైకొనడం అవసరమని కూడా ఈ మహాసభ సూచించింది.

రూపాయి విలువ తగ్గింపువల్ల ఇతర దేశాలకు చెల్లించవలసిన మొత్తాల సమస్య పరిష్కారం కాలేదని ఈ మహాసభ పేర్కొన్నది.

రైల్వేల నిర్వహణను మెరుగు పరచాలని, సరకుల రవాణా చార్జీలు, ప్రయాణం చార్జీలు తగ్గించాలని ఈ మహాసభ కోరింది.

రవాణా, కమ్యూనికేషన్ల వ్యవస్థను పటిష్టం చేయాలని కూడా ఈ మహాసభ సూచించింది. ఈ వ్యవస్థలలో వివిధ పద్ధతులను అభివృద్ధి పరచడానికై అఖిల భారత స్థాయి ప్రణాళిక, ప్రాంతీయ ప్రణాళికలు అవసరమని ఈ మహాసభ సూచించింది.

దక్షిణ ప్రాంతంలోని కొన్ని రాష్ట్రాలలో విద్యుచ్ఛక్తి సరఫరా రేట్లు హెచ్చింపువల్ల పరిశ్రమపై విపరీతమైన భారం పడుతున్నదనీ, పరిశ్రమలకు సరఫరా చేసే విద్యుచ్ఛక్తి రేట్ల లో వ్యత్యాసాలు ఉండరాదనీ కూడా ఈ మహాసభ అభిప్రాయపడింది.

మహబూబ్‌నగర్‌లో రాష్ట్ర మంత్రి అరిగె రామస్వామి పర్యటన

మహబూబ్‌నగర్, జూలై 16

రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ అరిగె రామస్వామి ఇటీవల పాడ్‌నగర్ జడ్చర్ల గ్రామాలలోని షెడ్యూల్ కులాల విద్యార్థులకు నిర్మించిన ప్రభుత్వ హాస్టళ్లను, జడ్చర్లలోని శిశు విహార్‌ను, మహిళామండలిని సందర్శించి ఈ ప్రాంతాలలో అమలు జరుగుతున్న వివిధ సంక్షేమ పథకాల కార్యకలాపాల గురించి దర్యాప్తు జరిపారు.

రాష్ట్ర మంత్రి శ్రీ అరిగె రామస్వామి వెంట ఉన్న వారిలో మహబూబ్‌నగర్ కలెక్టర్ శ్రీ ఎస్. ఎస్. ఆచంట పోలీసు సూపరింటెండెంటు శ్రీ కృష్ణకుమార్ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె.కె.రెడ్డి కలరు. మంత్రి శ్రీ అరిగెరామస్వామి జిల్లా మహిళా సంక్షేమ శాఖాధికారి కార్యాలయంలో జరిగిన సభకు హాజరై ముగ్గురు ముస్లిం మహిళలు జహాంబీ, మరియంబీ, సుల్తానాబేగంలకు కుట్టుమిషన్లను, మరో స్త్రీ సర్వమ్మకు దుకాణం ఏర్పాటు చేసుకొనడానికై 200రూపాయల మొత్తాన్ని బహూకరించారు. సభకు శ్రీ కె.కె.రెడ్డి అధ్యక్షత వహించారు.సభలో శ్రీఅరిగెరామస్వామిప్రసంగిస్తూ ప్రజలకు మేలు చేయడానికై ప్రయత్నించవలసిందని ప్రజలు స్వయం సహాయక దృక్పథం అలవర్చుకొనేటట్టు చూడవలసిందనీ అధికారులనుకోరారు. మహిళాసంక్షేమశాఖ రీజినల్ అసిస్టెంట్ డైరెక్టర్ జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. కె. రెడ్డికూడా ఉపన్యసించారు. అంతకుముందు జిల్లామహిళా సంక్షేమశాఖ అధికారి మంత్రి శ్రీ అరిగె రామస్వామికి స్వాగతంచెప్పారు.

సభకుముందు రాష్ట్రసాంఘికసంక్షేమ శాఖమంత్రి శ్రీ అరిగె రామస్వామి మహిళల సమున్నతీకరణగృహాన్ని పృథ్వి శిశుల ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించారు.

మహబూబ్‌నగర్‌లో 'అవర్ ఇండియా' ఎగ్జిబిషన్

రాష్ట్ర పౌరసంబంధాల సమాచార శాఖ తోడ్పాటుతో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖకు చెందిన ఫీల్డ్ ఎగ్జిబిషన్ జిల్లా కార్యాలయాధికారులు ఇక్కడ పోలీసు బారకాసులో ఇటీవల నిర్వహించిన అవర్ ఇండియా ఎగ్జిబిషన్‌ను జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె.కె.రెడ్డి ప్రారంభించారు. మహబూబ్‌నగర్ కలెక్టర్ శ్రీ ఎస్.ఎస్. ఆచంట అతిథులకు స్వాగతం చెప్పారు.

వచ్చే డిసెంబరుకల్లా జాతీయ విద్యా విధానంపై నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 16 (యు.ఎన్.ఐ)

విద్యాకమిషన్ సిఫార్సుల ప్రచారం జాతీయ విద్యా విధానాన్ని రూపొందించి తీర్మాన రూపంలో ప్రకటించడానికి అనువరించవలసిన పద్ధతి విషయంలో కేంద్ర మంత్రివర్గం ఒక నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. విద్యా విధానంపై తీర్మానాన్ని డిసెంబరులోగా జారీ చేస్తారు.

ముప్పై మంది పార్లమెంటు సభ్యుల నలవో సంఘం రూపొందించిన ఈ నివేదికపై జూలై 24న సంతకాలు అవుతాయి. జూలై 25న లోక్‌సభకు సమర్పిస్తారు.

కొఠారి కమిషన్ నివేదికతో పాటు ఈ నివేదికనుకూడా ప్రభుత్వం చర్చకు ప్రతిపాదిస్తుంది.

పార్లమెంటు సభ్యుల నివేదిక రాష్ట్ర ప్రభుత్వాలకుకూడా అభిప్రాయార్థం పంపుతారు.విద్యావ్యవహారాల కేంద్ర సలహా సంఘం ఈ నివేదికపై చర్చించడానికి త్వరలో సమావేశమవుతుంది. ఆతర్వాత సెప్టెంబరు 11, 12 తేదీలలో యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ల సమావేశం జరుగుతుంది. ఇదంతా జరిగిన తర్వాత జాతీయ విద్యా విధానంపై సమగ్ర తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందిస్తుంది.

సోవియెట్ అధినేతలు పదవీభ్రష్టులవుతారని పీపుల్స్ డైయిలీ జోస్యం

హాంగ్ కాంగ్ జూలై 16 (యు.పి ఐ.)

మధ్యప్రాచ్య సంక్షోభంలో సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ అధినేత నికితా క్రుశ్చేవ్, ప్రధాని అలెక్సీ కొసిగిన్ దేశ ప్రతిష్ఠను అమ్మివేశారని ఆరోపిస్తూ, వారు పదవీభ్రష్టులు కానున్నారని చైనా కమ్యూనిస్టుపార్టీ అధికార పత్రిక పీపుల్స్ డైయిలీనేడు జోస్యం చెప్పిందని పెకింగ్ రేడియో అంటున్నది.

"పరిశీలకుడు" రాసిన ఒక వ్యాసం పైవిధంగా జోస్యం చెప్పింది. పార్టీలోని ఒక ఉన్నతాధికారి, బహుశా మావ్ సేటుంగ్ ఈ వ్యాసాన్ని రాశారని భావిస్తున్నారు.

ఈ వ్యాసం పూర్తి పాఠాన్ని పెకింగ్ రేడియో ప్రసారం చేసింది.

ఈ నెల25న పోప్‌పాల్ టర్కీ ప్రయాణం

వాటికన్‌సిటీ జూలై 16 (ఎ.పి)

జెరూసలేమ్‌లోని పవిత్రస్థలాల పరిరక్షణకు మార్గాలను గూర్చి ఇస్

తాజ్‌మహల్ టాకీస్
(మల్లేపల్లి) హైదరాబాద్
జూలై 17, 18, 19, 20 తేదీలు
రోజు మధ్యాహ్నం 3-00 గంటల నుండి మ్యాట్నీ
ఈడూజోడూ
(కొత్త ప్రింట్)
అక్కయ్య, జమున, గుమ్మడి, రమణారెడ్డి

నేటి నుండి (20-7-67)
గురువారం వరకు
ప్రతిరోజు ఉదయం 11-30ఆట
'తోడూ నీడా'
ఎన్.టి. రామారావు, భానుమతి, జమున
నోబుల్ టాకీస్-(మల్లేపల్లి)
హైదరాబాద్

అంజలి
రోజూ ఉదయం 10-30 ఆట
చెరపకురా చెడేవు
ఎన్.టి. రామారావు, జానకి, రేలంగి
రేట్లు. 0-50, రు: 1-00, 1-40, 1-80
ఉదయం ఆటలలో ప్రథమపర్యాయం
21-7-67నుండి "రాముడుభీముడు"
(TRUPIX)

4 వ సంయుక్త వారం!
సువోజ్వల పౌరాణిక చిత్రం
"శ్రీకృష్ణ మహిమ"
తొలి నటబృందం, సాంకేతిక నిపుణులతో
ప్రభాత్ రాజేశ్వర్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
-మేఘదూత్ రిలీజ్-
(TRUPIX)

30 వ వారం!

రహత్‌మహల్
ముషీరాబాద్, హైదరాబాద్
రోజూ 2 ఆటలు: 6-00, 9-30.
ఎస్.ఎస్.ఎ.పి. రిలీజ్

నేడే చూడండి! నేడే చూడండి!!
(నందనా ఫిలింస్)

నిర్మాతలు. మాటలు: దర్శకత్వం:
మహేష్‌కుమార్, శేషగిరిరావు ముళ్ళపూడి బాపు
దిల్‌షాద్-హైదరాబాద్ అలంకార్-సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 3-15, 6-15, 9-30
శ్రీదుర్గాకళామందిర్-వరంగల్
శ్రీ ఫిల్మ్స్

దీక్ష విరమించాలని సీతాదేవికి తెన్నేటి విజ్ఞప్తి

హైదరాబాదు, జూలై 16 (పిటిఐ)

విశాఖపట్టణంలో ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పాలని కోరుతూ శ్రీమతి మరువాడ సీతాదేవి గత 18 రోజులుగా కాకినాడలో నిరాహారదీక్ష కొనసాగిస్తున్నారు. విశాఖపట్టణంలో ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పాలని కేంద్రం నిర్ణయం గైకొనని పక్షంలో ఈనెల 21వ తేదీన కాకినాడ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆత్మాహుతి చేసుకుంటానని ఆమె పుత్రుడు రామమోహన్ ప్రకటించారు.

దీక్ష విరమించాలని తన పుత్రుని ఆత్మాహుతి సంకల్పాన్ని కూడా విరమింపజేయాలని శ్రీసీతాదేవికి విజ్ఞప్తి చేస్తూ శ్రీ తెన్నేటి విశ్వనాథం నిన్న ఆమెకు తంతి పంపారు.

పాన్సీదేవి ప్రాంతంలో రహస్యకేంద్రాల పైదాడి: ఇద్దరి అరెస్టు

నక్సల్‌బారి, జూలై 16 (పి.టి.ఐ)

పాన్సీదేవి పోలీసు స్టేషన్ ప్రాంతంలోని గ్రామాలలో తిరుగుబాటుదార్ల రహస్య కేంద్రాలపై పోలీసులు నిన్న దాడిచేసి ఇద్దరిని అరెస్టుచేసారు. ముఖ్యమైన పత్రాలు పెక్కింటిని స్వాధీనం చేసుకున్నారు.

భరీబారి ప్రాంతంలో తీవ్రవాద నాయకుని ఇంటిపై దాడిచేసి 60 మందిని అరెస్టు చేసారు. భారీబారి, గంగారామ్ తేయాకు తోటలను సోదాచేసి పెద్ద సంఖ్యలో విల్లుముల్లలను, బరిసెలను స్వాధీనం చేసుకున్నారు.

ఈ ప్రాంతంలో పోలీసు చర్యపై స్వయంగా అజమాయిషీ చేయడానికై రాష్ట్ర పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ స్వయంగా ఇక్కడికి వచ్చారు. ఈనెల 21వ తేదీవరకు ఆయన ఇక్కడ ఉంటారు.

6 వ సంయుక్త వారం!
త్యాగమూర్తి ప్రణయగాథా చిత్రం
నరమ్‌కదాస్
బహూ బేగమ్
(ఈస్ట్‌మన్ కలర్)

మీనాకుమారి, అశోక్‌కుమార్, ప్రదీప్‌కుమార్, జానీవాకర్
దర్శకత్వం: సంగీతం:
ఎమ్. సాదిక్ రోషన్
జమరుద్ నోబుల్
హైదరాబాద్ హైదరాబాద్
చిత్రాణి-సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 3-15, 6-15, 9-30
పిక్చర్‌ప్యాలెస్
నిజామాబాద్
-మహేశ్వరీ పిక్చర్స్ రిలీజ్

వాడిజ్ఞ పారిశ్రామిక మండలుల ఉపాధ్యక్షులు మిస్టర్ మిషాసిథకు ఈ నెల 14 రవీంద్ర భారతిలో ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రారంభోత్సవ జరిపినప్పటి దృశ్యం

బర్మాలో చైనీయుల పెకింగ్ వ్యతిరేక ప్రదర్శనలు

రంగూన్, జూలై 16 (ఎ.ఎఫ్.పి)

స్థానిక చైనీయులు పెకింగ్ ఆశయాలను, లక్ష్యాలను సంపూర్ణంగా వమ్ము చేస్తూ, పెకింగ్ వ్యతిరేక ప్రదర్శనలు దిగదిగనాధికంగా జరుపుతున్నారని బర్మా ప్రభుత్వ పత్రిక "గార్డియన్" ప్రకటించింది.

దేశంలో కల్లోలపరిస్థితులు నెలకొనడానికి బదులు, ప్రజలు విప్లవమండలి అధ్యక్షుడు, బర్మానాయకుడు జనరల్ నెవిన్‌ను సమర్థిస్తూ అపూర్వమైన దేశభక్తిని ప్రదర్శిస్తున్నారని ఈ పత్రిక వివరించింది.

బర్మాలో నెవిన్ నదానర్వదా తిరుగులేని నాయకుడు బర్మా దేశమంతటా పెకింగ్ కుత్సిత ప్రయత్నాల పట్ల నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి. బర్మా ప్రభుత్వం, నెవిన్ ప్రతిష్ఠ దినదినం ఇనుమడిస్తున్నది అని ఈ పత్రిక వ్రాసింది.

అరబ్ శిఖరాగ్ర చర్చల కొనసాగింపు

కైరో, జూలై 16 (ఎ.ఎఫ్.పి)

ఇరాక్, సిరియా, సూడాన్ అల్జీరియా, అల్జీరియన్ రిపబ్లిక్ అధినేతలు కైరో మహానగరి సందర్శంగా రెండవ పాక్షిక సమావేశమైనారు.

ఇరాక్ ప్రెసిడెంటు అబ్దుల్ రహమాన్, సిరియా డాక్టర్ నూరుద్దిన్ అతాసీ, సూడాన్ ఇస్మాయిల్ అల్ అజ్హారీ, అల్జీరియా హువారీ బౌమెదియెన్, ఈజిప్టు జనరల్ అబ్దుల్ నాసర్ ఈ సమావేశంలో పాల్గొంటున్నారు.

అల్జీరియా రాజ్యసమితి జనరల్ అసెంబ్లీ చర్చలో పాల్గొని వచ్చిన సూడాన్ ప్రధాని నివేదిక విన్న తర్వాత, అరబ్ దేశాల అధినేతలు చర్చలు కొనసాగిస్తారు.

నేడు ఉదయం నాసర్-అతాసీ చర్చలు రెండు గంటలసేపు సాగాయి. సూడాన్, అల్జీరియా నాయకులు, ఇరాక్, సిరియా నాయకులు అరగంట సేపట్లో చర్చలు ముగించారు.

అస్సాంకు కేటాయించిన ధాన్యం సరఫరాలకు కలకత్తాలో ఆటంకం

కేంద్ర మంత్రి విస్మయం

గౌహతి జూలై 16 (యు.ఎన్.ఐ.)

కేంద్రం అస్సాం రాష్ట్రానికి కేటాయించిన ఆహార ధాన్యాలను కలకత్తా నుండి పంపించక పోవడం వల్ల కేంద్ర ఆహార వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ డి. ఎరింగ్ నేడు ఆశ్చర్యం వెలిబుచ్చారు.

శ్రీ ఎరింగ్ రెండు రోజుల పర్యటనపై ఈ పట్టణానికి వచ్చారు. నెలకు 20 వేల టన్నుల గోధుమలు కేటాయించాలని ఈ రాష్ట్రం కోరిందని ఆయన చెప్పారు.

రాష్ట్రం అవసరాలను కేంద్రం పూర్తిగా తీర్చజాలదు. కేంద్రం కేటాయించిన ధాన్యం కూడా పూర్తిగా ఇక్కడికి చేరడం లేదని ఇప్పుడు తెలిసింది. అని ఆయన చెప్పారు.

ఢిల్లీకి తిరిగి వెళ్ళేటప్పుడు ఈ విషయంపై కలకత్తాలో సమగ్రంగా దర్యాప్తు జరుపుతానని శ్రీ ఎరింగ్ చెప్పారు.

అధికాహారోత్పత్తి సాధన విషయంలో ఈ రాష్ట్రంలో గల అవకాశాలు దాని అవసరాలు కేంద్రానికి పూర్తిగా తెలుసునని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు.

నిజాం నవాబుతో కరణ్‌సింగ్ చర్చలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 16

కేంద్ర విమానయాన, రవాణా వ్యవహారాల మంత్రి డాక్టర్ కరణ్ సింగ్ నేడు నిజాం నవాబు మీర్ బర్కత్ అలీఖాన్‌ను కలుసుకొని ఆయన ఇష్టాగోష్ఠి సంభాషణలు జరిపారు.

నాను మీర్ బర్కత్ అలీఖాన్ ఇంగ్లాండులో చదువుకొంటున్నప్పుడు కాలేజీ మిత్రులనని పాత మిత్రుని కలుసుకున్నాను తప్ప ఈ సమావేశం ప్రత్యేకత ఏమీ లేదని డాక్టర్ కరణ్ సింగ్ అన్నారు.

మాజీ సంస్థానాధీశుల భరణాల గురించి ఏమైనా మాట్లాడారా అని ప్రశ్నించగా ఆయన సమాధానం చెప్పకుండా దాటు వేశారు.

ఈ విషయంపై తన వ్యక్తిగత అభిప్రాయం ప్రధానికి చెప్తానని డాక్టర్ కరణ్ సింగ్ అన్నారు.

జూలై 20 న మైసూర్ మహారాజా కూడా నిజాంను కలుసుకోబోతున్నందువల్ల దేశంలోని పెద్ద మాజీ సంస్థానాధీశుల సంభాషణలపై అభిజ్ఞ వర్గాలలో ఊహాగానాలు సాగుతున్నాయి.

రామచంద్రరావుకు శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు

న్యూఢిల్లీ జూలై 16 (పి.టి.ఐ)

ఆంధ్ర యూనివర్సిటీలో ప్రొఫెసర్ శ్రీ బి. రామచంద్రరావుకు శాస్త్ర విజ్ఞాన శాస్త్రంలో 1966 సంవత్సరపు శాంతి స్వరూప్ భట్నాగర్ స్మారక అవార్డు ప్రధానం చేయాలని వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధనా మండలి నిర్వాహక సంఘం నిర్ణయించింది.

ఇంజనీరింగ్ విషయంపై అవార్డును ప్రధానం చేయడానికి అమెరికా సంస్థలోని ప్రొఫెసర్ శ్రీ ఎ. ఎస్. రావును ఎంపిక చేశారు.

ఈ నిర్ణయాలు నిన్న ఇక్కడ జరిగాయి

మద్రాస్‌లో మూడు గుడిసెల దగ్ధం

మద్రాసు, జూలై 16 (యు.ఎన్.ఐ)

మద్రాస్ నగరంలో వరుసగా 16వ రోజు నేడు కూడా అగ్ని ప్రమాదాలు సంభవించాయి. మైలాపూర్ ప్రాంతంలోని రెండు వాడలలో నేడు మంటలు గుప్పు ప్రమాదాలు జరిగాయి. మూడు గుడిసెలు దగ్ధమైనాయి.

నక్సల్‌బారీ తీవ్రవాదులు నేపాల్‌కు పారిపోయిన సూచన

సిలిగురి, జూలై 16 (యు.ఎన్.ఐ)

నక్సల్‌బారీ తీవ్రవాదుల నాయకులు ఒకరిద్దరితోనవో కొందరు సరిహద్దుదాటి నేపాల్ తూర్పు ప్రాంతంలోకి తప్పించుకుపోయి ఉండవచ్చునని అనుమానం ఇక్కడి వర్గాలలో ప్రబలంగా ఉన్నది.

పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎ. పి. ముఖర్జీని ఈ విషయమై విలేకరులు ప్రశ్నించగా ఆయన ఖండించనూలేదు. ధృవపరచనూలేదు. అయితే తీవ్రవాదులు నేపాల్‌కు తప్పించుకుపోయే అవకాశం లేకపోలేదని ఆయన అన్నారు. అయితే సరిహద్దులలో గట్టిగా కట్టుదిట్టాలు ఏర్పాటుచేసినట్టు ఆయన పేర్కొన్నారు.

నేపాల్‌లోని చైనా అనుకూల కమ్యూనిస్టులు తూర్పు ప్రాంతంలో సరిహద్దులకు సమీపంలో ఉన్న రుపా, భద్రపూర్ పట్టణాలలో పెద్దసంఖ్యలో ఉన్నారు. వారు భారతదేశానికి వ్యతిరేకంగా స్థానిక ప్రజలలో ప్రచారం చేస్తున్నారు.

నేపాల్‌కు తప్పించుకుపోయే తీవ్రవాదులను తమకు అప్పగించవలసిందిగా ఆ దేశప్రభుత్వాన్ని మన ప్రభుత్వం కోరే అవకాశం ఉన్నది.

ఇంఫాల్‌లోని భద్రతా దళాలన్నీ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

ఇంఫాల్ జూలై 16 (యు.ఎన్.ఐ)

ఇంఫాల్-తమెంగ్‌లాంగ్ రోడ్డుపై నాగా విద్రోహులు బుధవారం నాడు రెండవసారి అస్త్రాత్రులతో దాడి చేయడంవల్ల మణిపూర్‌లోని భద్రతా దళాలన్నిటిని హెచ్చరించినట్టు అధికారికంగా తెలియవచ్చింది.

ఈ దాడిలో సెంట్రల్ రిజర్వుపోలీసు సిగ్నలర్ ఒకరు మరణించాడు. మరొక సాయిధ పోలీసు గాయపడ్డారు. మొదటి దాడి కూడా ఇదే రోడ్డుపై 52వ మైలు పోస్ట్ వద్ద జరిగినది. రెండవ దాడి అదే రోజున కొద్ది గంటల తరువాతనే 32వ మైలు పోస్ట్‌వద్ద జరిగినది.

మొదటి దాడిలో 28 మంది పోలీసులు మరణించారు. గత 20 ఏళ్ళలోనూ ఇంతటిఘోరమైన దాడి ఎన్నడూ జరగలేదని తెలుస్తున్నారు.

అదే రోజున, ఇక్కడికి సుమారు 14 మైళ్ళ దూరంలోనున్న నేక్కూయి-ఖుల్ రోడ్డుపై 160 అడుగుల హామిల్టన్ వెంతెనను డైనమెంట్‌తో పేల్చివేశారు. ఈ వంతెన రెండు ప్రక్కలు పూర్తిగా ధ్వంసమై పోయాయి.

ఈ భూభాగ లోని వంతెన అన్నిటి వద్దా భద్రతాదళాలను ఏర్పాటు చేస్తున్నారు.

అహమదాబాద్‌లో మరో ఇంగ్లీషు దినపత్రిక ప్రారంభం

అహమదాబాద్, జూలై 16

"ది వెస్టర్న్ టైమ్స్" అనే కొత్త దిన పత్రిక నేడిక్కడ వెలువడింది. గుజరాత్‌నుండి వెలువడుతున్న ఇంగ్లీషు దిన పత్రికలలో ఇది రెండవది. "గుజరాత్ హెరాల్డ్" అనే పత్రిక ప్రచురణ గత వేసవిలోనే ఆరంభమైనది.

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్ స్టేట్స్‌మన్ (కలకత్తా) సంపాదకుడు శ్రీ ప్రాణ్ చోప్రా ప్రభృతులు ప్రారంభోత్సవానికి హాజరైనారు.

అఫ్ఘన్ వాణిజ్య బృందం ఢిల్లీరాక

న్యూఢిల్లీ, జూలై 16 (యు.ఎన్.ఐ)

భారత ప్రభుత్వంతో చర్చలు జరిపే నిమిత్తం ఆఫ్ఘనిస్తాన్‌నుండి ఎనిమిది మంది సభ్యులుకల వాణిజ్య ప్రతినిధి వర్గం నేడు ఇక్కడికి వచ్చింది.

కొత్త వాణిజ్య ఒప్పందంపై ఆ ప్రతినిధి వర్గం సంతకాలు చేయవచ్చని తెలుస్తున్నది.

13వ సంయుక్త వారం!
రేఖా మురళీ ప్రొడక్షన్స్ పద్మజాతం సమర్పించు
శ్రీశ్రీశ్రీ మర్యాద రామన్న
సాగర్-హైదరాబాద్ సెలెక్ట్-బొలారం
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
(LINK)

నేడే చూడండి! నేడే చూడండి!!
ఎస్. వి. ఆర్. ఫిలిమ్స్ వారి
చదరంగం
దర్శకత్వం: ఎస్ వి రంగారావు
ఎస్. వి. రంగారావు, జమున, హరనాథ్, రమణారెడ్డి, సూర్యకాంతం, అంజలి.
జగత్ హైదరాబాద్ వెంకటలక్ష్మి
హైదరాబాద్ ఖమ్మంమెట్టు
రోజూ 2 ఆటలు. 6-15 9-15. -పూర్ణా రిలీజ్-
(LINK)

గగుర్పాటుగొల్పే సాహసఘటాలుగల మేటి చిత్రం.
ఆపరేషన్ కౌంటర్ స్పై
(టెక్నికలర్, టెక్నిస్కోప్) (వయోజనులకు మాత్రమే)
మనోహర్-సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 3-30, 6-30, 9-30
(LINK)

నేడే చూడండి! నేడే చూడండి!!

శేఖర్ ఫిలిమ్స్
భీమావిజయం
దర్శకుడు సి. పుల్లయ్య అనుగొల్లభామ కథ
ఉత్తమ చిత్ర ఫిలిమ్స్
ఒకే పర్యాయం
కమల్. రీగల్ నటరాజ్
హైదరాబాద్ సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 3-15, 6-30, 9-30
మరియు
రామా సుందర్ అశోక్
వరంగల్ ఖమ్మంమెట్టు నిజామాబాద్
-దివ్యదర్శి రిలీజ్

కడుపుబ్బ నవ్వించే హాస్యాలు, కడుతరగని ఘట్టాలతో నిండిన జానపద గాథ
శ్రీ ప్రొడక్షన్స్ సమర్పించు
దేవుని గెలిచిన మానవుడు

దర్శకత్వం: సంగీతం:
ఎస్ భావనారాయణ హెచ్. కృష్ణమూర్తి రాజన్-నాగేంద్ర
కా. శాంతారావు రాజబాబు మిక్కిలినేని. ఎల్. వాణిశ్రీ
గీతాంజలి విజయలలిత సరస్వతి ఛాయాదేవి మాలతి మొదలు
దీపక్ అంజలి సరోజ్
హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్
నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30
-పూర్ణా రిలీజ్-

ఆకాశవాణి

మంగళవారం 18-7-1967

హైదరాబాద్-ఎ

[89.42 మీ. (3355 కిలో సై)
ఉ: 6.00 నుండి 7.45 వరకు]
[49.03 మీ. (6120 కిలో సై)
ఉ: 8-00 నుండి 9-00 వరకు]
[42.02 మీ (7140 కిలో సై)
మ: 11-45 నుండి 2-30 వరకు]
[62.50 మీ (4800 కిలో సై)
సా: 5-30 నుండి రా: 10-40 వరకు]

405.4 మీ (740 కిలో సై)

ఉ: 6-00 వందేమాతరం, మంగళం, కార్యక్రమ వివరణ 6-10భక్తి గీతి (విజయవాడ నుండి కిలే) 6-40 గ్రామములో వార్తలు 6-45 సూక్తి ముక్తావళి 6-50 వాద్య గోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 విజయవాడవలె 7-45 సుగం సంగీత్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలోవార్తలు 8-30 విజయవాడ వలె 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ: 11-45 ఉన్నత పాఠశాలలకు 12-05 ప్రసార సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమం 1-00 వనితావాణి (విజయవాడ నుండి కిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణసూచన. 2-30 ప్రసార సమాప్తి.

5-30 స్థానిక ప్రకటనలు 5-35 విజయవాడవలె 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్ కడపటి మాత్రమే) 6-25 ముఖ్యప్రకటనలు విరామ సంగీతం 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-00 తెలుగులోవార్తలు 7-15 వెలుగుబాట 7-30 రేడియో వార్తా వాహిని 7-45 ప్రాచీనకాశ్మీర్ రాజులు 7-55 విరామ సంగీతం 8-00 మీదు కోరిన పాటలు 8-40 వాద్య సంగీతం, సిలయవిద్వాంసులు 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీ నుండి కిలే 9-30 విజయవాడవలె 10-30 ఆంగ్లములోవార్తలు 10 30 హిందీలో వార్తలు 10-40 వాతావరణ సూచన జనగణమన ప్రసార సమాప్తి.

కడప

888.8 మీ (900 కిలో సై)

సా: 5-30 నుండి రా: 10-40 వరకు

శనివారములు మాత్రము

సా: 5-30 నుండి రా: 11-10 వరకు

విశాఖపట్నం

822.6 మీ (980 కిలో సై)

సా: 5-30 నుండి రా: 10-40 వరకు

హైదరాబాద్-బి

283 మీ (1060 కిలో సై)

మ: 2-00 ఎఫ్. సి. పన్వార్: 2-10 ఉర్దూలో వార్తలు 2-20 కన్నడపాటలు 2-30 స్త్రీల కార్యక్రమము (హిందీ) 3-00 ప్రసార సమాప్తి

8-00 మరాటీలో తలకు 8-30 గులాం జాఫర్ ఖాన్ సారంగి 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-00 జనగణమన ప్రసార సమాప్తి

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ: 6-00 వందేమాతరం, సుప్రభాతం, 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తి ముక్తావళి (హైదరాబాద్ నుండి కిలే) 6-50 బాలధారలు 6-55 విరామసంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 ఆర్. కృష్ణమూర్తి వీణ 7-45 సంగీతశకలు (జూనియర్లకు) 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ఎస్.సి. వి. జగన్నాథాచార్యులు 9-00 ప్రసార సమాప్తి.

మ: 11-45 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి కిలే) 12-05 ప్రసార సమాప్తి

12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి కిలే) 1-00 వనితావాణి 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన 2-01 చిత్రతరంగిణి-ఫిల్మ్ సంగీతం 2-10 హైదరాబాద్ వలె 2-30 ప్రసార సమాప్తి.

సా: 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం 5-50 పురాణ కాలక్షేపం (భాగవతము నుండి) 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 వార్తాసంచయము 6-25 ప్రకటనలు 6-30 పాట సీమలు 7-00 తెలుగులో వార్తలు 7-15 వెలుగుబాట (హైదరాబాద్ నుండి కిలే) 7-30 రేడియో వార్తావాహిని (హైదరాబాద్ నుండి కిలే) 7-45 చిత్రతరంగిణి ఫిల్మ్ సంగీతం 8-00 ఉభయకుశలోపరి (శ్రోతల ఉత్తరాలకు జవాబులు) 8-40 ప్రాదేశిక సుగం సంగీత 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీ నుండి కిలే 9-30 రాణి రుద్రమదేవి సంగీత నాటిక 10-15 లలిత సంగీతం 10-30 ఆంగ్లములో వార్తల 10-35 జనగణమన, ప్రసార సమాప్తి.